VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి : 05 సంచిక : 126 పేజీలు : 8
మంగళవారం14-10-2025 వెల : 5/-
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## హమాస్ బందీల విడుదల



### -ట్రంప్‌కు మోదీ కితాబు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇజ్రాయెల్-హమాస్ మధ్య సంధి కుదిరి, హమాస్ తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయేలీలను విడుదల చేసింది. ఈ పరిణామాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. రెండేళ్లకు పైగా హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలను స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బందీల స్వేచ్ఛ సంబంధిత కుటుంబాల ధైర్యానికి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్థిరమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి గుర్తింపుగా నిలుస్తుందని మోదీ అన్నారు. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్‌లు ఇటీవల కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఈ క్రమంలో 20 మంది బందీలను హమాస్ ఇజ్రాయెల్‌కు అప్పగించింది. త్వరలో 28 మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను అప్పగించనుంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.

## సీఆర్డీఏ భవనం ప్రారంభం మన అభివృద్ధి యాత్రకు ఆరంభం



### అమరావతి రైతులను మరచిపోమన్న సీఎం చంద్రబాబు

అమరావతి (ప్రశ్న న్యూస్)'రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. త్వరలో అమరావతి రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతాను. అమరావతి రైతులను మరిచేదే లేదు ఎలాంటి అనుమానం అక్కర్లేదు. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం'అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిలో సీఆర్డీయే కార్యాలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ప్రతి ఫ్లోర్‌లోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం సీఆర్డీయే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.'రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని సక్సెస్ చేసిన చరిత్ర అమరావతి రైతులదే'అని

మిగతా 2లో


# మంత్రుల మధ్య ముదురుతోన్న వివాదాలు

## స్థానిక ఎన్నికలపై ఎఫెక్ట్ పడుతుందా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పలువురు మంత్రుల మధ్య వివాదం కొనసాగుతోందని తెలిసిందే. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ తనను అవమానించేలా మాట్లాడారని, క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వివాదం పెద్దది అవకూడదని భావించి మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పడంతో అంతా సర్దుకున్నట్లే అనిపించింది. కానీ ఇదే వివాదంలో మంత్రి వివేక్ వెంకటస్వామిపై అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం సద్దుమణగలేదు. కులం ఆధారంగా కొందరు తనపై కుట్రచేస్తున్నారని వివేక్ ఆవేదన వ్యక్తంచేశారు.

**అడ్లూరి లక్ష్మణ్ పై వివేక్ విమర్శలు..**

నిజామాబాద్‌లో జరిగిన మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత నామీద ఉంది. పార్టీ గెలిస్తే కాంగ్రెస్ లో నాకు మంచి పేరు వస్తుందని కొందరు కులం కార్డుతో కుట్రలు చేస్తున్నారు. ఆ సమావేశంలో నేను ఎవరినీ ఏమీ అనలేదు. కానీ విషయంపై వివేక్ స్పందించలేదని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మీటింగ్ లో నా ఫోన్ చూసుకుంటున్న. ఎవరినీ కించ పరచలేదు. ఆ తరువాత మరో మీటింగ్ జరిగితే అడ్లూరి లక్ష్మణ్ పక్కనే కూర్చొన్నాను. కానీ తాను మాదిగ అని అంటూ మాలలు తనను తక్కువ చేస్తున్నారనేలా మాట్లాడటం సరికాదు. అడ్లూరి లక్ష్మణ్ ను ప్రోత్సహించింది మా నాన్న వెంకటస్వామి (కాకా). నా తండ్రి వెంకటస్వామి జయంతి కార్యక్రమం కార్డులో అడ్లూరి లక్ష్మణ్ పేరు లేదని విమర్శించాడు. కానీ మంత్రి శ్రీధర్ బాబు తండ్రి జయంతి కార్యక్రమం కార్డులోనూ ఎవరి పేరు వేయలేదు. కొందరూ అడ్లూరి లక్ష్మణ్‌కు విషం ఎక్కిస్తున్నారు. దాంతో నాకు సంబంధం లేకున్నా వివాదాల్లోకి లాగే ప్రయత్నం చేస్తున్నారని' వివేక్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవిపై తనకు వ్యామోహం లేదని, దళితుల కోసం పోరాటం చేస్తున్న తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.



**స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన అడ్లూరి లక్ష్మణ్..**

నిజామాబాద్‌లో మాల సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో సహచర మంత్రి వివేక్ తన గురించి మాట్లాడటం బాధాకరమన్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్. జయంతి కార్యక్రమాల్లో పేరు లేదని నేనెక్కడా మాట్లాడకపోయినా వివేక్ ఆ విషయాన్ని తనకు ఆపాదించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ వివేక్ తండ్రి వెంకటస్వామి జయంతి వేడుకలు ధర్మపురిలో నిర్వహించిన తరువాతే నేను హైదరాబాద్ బయలుదేరాను. నా శాఖ కార్యక్రమానికి వచ్చి వస్తాడా రాడా వెళ్లిపొమ్మంటారా అని మాట్లాడటం సరికాదు. మంత్రి పొన్నం ప్రభాకర్ నన్ను జంతువుతో పోల్చి మాట్లాడతే కనీసం ఖండించలేదని బాధతో అడిగాను. మరుసటి రోజు వివేక్ వ్యక్తిగతంగా ఫోన్ కాల్ చేస్తాడని భావించా. కానీ అలా జరగలేదు. నేడు నిజామాబాద్‌లో వ్యక్తిగతంగా నా పేరు తీయడం, నాపై విమర్శలు చేయడాన్ని వివేక్ విజ్ఞతకే వదిలేస్తున్నా. నేను కాంగ్రెస్ నేతను. ఏమైనా సమస్య వస్తే రాష్ట్ర క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నవారు కూర్చుని మాట్లాడుకోవాలి. ఇలా టార్గెట్ చేసి కామెంట్స్ చేయడం బాధాకరం. తోటి మంత్రి దళితుడిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకపోగా అడిగినందుకు నన్ను తప్పు పడుతున్నారు. ఏం జరిగినా సరే.. నేను పార్టీ గీత దాటే వ్యక్తిని కాదని' అడ్లూరి స్పష్టం చేశారు.

**పీసీసీ చీఫ్ కు ఎవరి మీద ఫిర్యాదు చేయలేదు - మంత్రి సీతక్క**

సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి. మీడియాలో వచ్చిన వార్తలను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్ళానని మంత్రి సీతక్క తెలిపారు. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరానన్నారు. ఆదివాసి వీర వనితలు సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక

మిగతా 2లో




## రాహుల్ గాంధీకి సుప్రీంలో చుక్కెదురు

### -ఓట్ చోరీపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం తిరస్కరణ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గొత కొద్ది కాలంగా అధికార బీజేపీ, ఓట్ చోరీకి పాల్పడుతోందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఎన్నికల సంఘంతో కలిసి ఓట్లను చోరీ చేస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అయితే ఈ పిల్‌ను సుప్రీం తోసిపుచ్చింది. ఈ మేరకు పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారించేందుకు నిరాకరించింది. ఈ విషయంలో ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. ఫిర్యాదు చేసినా ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ సుప్రీం కోర్టు ధర్మాసనానికి తెలియజేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేయవద్దని ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని స్పష్టం చేసింది. కాగా, ఎలక్టోరల్ రోల్స్‌లో అనేక అవకతవకలు జరిగాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. దాని వల్ల

మిగతా 2లో



## బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ సరికొత్త వ్యూహం

### -సుప్రీంలో తేల్చుకుందామని నిర్ణయం.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీవల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో

మిగతా 2లో

## ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ



### కర్నూలు సభకు రావాలని ఆహ్వానం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు న్యూఢిల్లీ లో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రభుత్వాధినేతగా 25 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకే ప్రయోజనం చేకూర్చే "నెక్స్ట్ జెన్ జీఎస్టీ" సంస్కరణలను ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జీఎస్టీ తాజా సంస్కరణల వల్ల ఆర్థిక లాభాలు, ప్రజలకు నేరుగా సేవింగ్స్ అందుతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలులో నిర్వహించనున్న ' సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్

మిగతా 2లో



## నాపై ఫిర్యాదు చేయడానికి ఏమిలేదు

కొండా సురేఖ ఫిర్యాదుపై పొంగులేటి

## జూబ్లీహిల్స్‌లో పోరు ప్రారంభమైంది

### -నిజం, ధర్మం మన వైపు ఉందన్న కేటీఆర్



2లో

## రూ.3 లక్షలు తిరిగి ఇచ్చేలా ఆదేశించండి

### -మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్



2లో

## గోపన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళ్దాం

### -భర్తను తలుచుకుని కంటతడి పెట్టిన మాగంటి సునీత



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025

# మంత్రుల మధ్య ముదురుతోన్న వివాదాలు

ఎమ్మెల్యేగా, మంత్రిగా పిసిసి చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లాను. సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైనంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పిసిసి చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు. మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యత. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

**పొంగులేటి వర్సెస్ కొండా సురేఖ..**

తన శాఖలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెత్తనం ఏంటని మంత్రి కొండా సురేఖ అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేడారం పనుల టెండర్లను తన అనుచరుడికి పొంగులేటి ఇప్పించే ప్రయత్నం చేయడం వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఏడు కోట్ల విలువైన టెండర్లకు సంబంధించి తన ప్రమేయం లేకుండా పొంగులేటి నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేయడంతో కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని కొండా సురేఖ సిద్దమైనట్లు ప్రచారం జరిగింది. ఇది తనకు అప్పగించిన మేడారం ఆలయం పనులు కనుక, సమస్య నిజమైతే వారితో మాట్లాడి పరిష్కరించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి సీతక్క తీసుకెళ్లారు. తమపై సీతక్క కంప్లైంట్ చేశారని సహచర మంత్రులు అనే వరకు విషయం వెళ్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఆ మాత్రం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తెలంగాణ మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తుండటం సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు తలనొప్పిగా మారుతోంది.

# జూబ్లీహిల్స్‌లో పోరు ప్రారంభమైంది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం, ధర్మం కూడా బీఆర్ఎస్ పక్షానే ఉన్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ రెడ్డి గురించి హైదరాబాద్ నగర ప్రజలకు బాగా తెలుసని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని అన్నారు. అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు సైతం ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కానీ, ఒక్క ముస్లిం ఎమ్మెల్సీ కానీ లేరని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేశారని, ఈసారి కూడా ఆయన టిక్కెట్ ఆశిస్తారని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయనను తప్పించేందుకు కేవలం కాగితంపై 'ఎమ్మెల్సీ' అని రాసి మోసం చేశారని విమర్శించారు. అజారుద్దీన్‌కు ఇచ్చే ఎమ్మెల్సీ నిలబడదని రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఆయన తెలిపారు.

షేక్‌పేటలో కబరస్థాన్‌కు ఇచ్చిన స్థలం కూడా ఆర్మీకి చెందినదని, అది కూడా కోర్టులో నిలబడదని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పారని, అది కూడా కోర్టులో నిలబడలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసినా ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను, మైనార్టీలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు గట్టిగా బుద్ధి చెబితే, ఢిల్లీలోని అధిష్ఠానం సైతం ఉలిక్కిపడుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు మోసపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొందని అన్నారు. దుర్గాదేవిలాగా, కాళికాదేవిలాగా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని ఇప్పుడు ప్రతి మహిళ అంటోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించిందని ఆయన ఆరోపించారు. ఒక ఇంట్లో అయితే ఏకంగా 43 దొంగ ఓట్లు నమోదు చేయించారని అన్నారు. కాంగ్రెస్ ఒక్కో వర్గానికి చాలా బాకీ పడిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పెంపు, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి ఇలా అన్నీ కాంగ్రెస్ బాకీలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

# సీఆర్డీఏ భవనం ప్రారంభం మన అభివృద్ధి యాత్రకు ఆరంభం

సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు.

**ల్యాండ్ పూలింగ్ విధానం తీసుకొచ్చి సక్సెస్ అయ్యాం**

'ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు, మనమే ఈ విధానాన్ని తెచ్చాం, సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ-స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది నాకు సంతోషంగా ఉంది'అని సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. 'అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్దతుగా నేను కూడా జోలె పట్టాను ఉద్యమానికి అండగా నిలిచాను. పడిన కష్టాలు మరిచిపోవద్దు మీరు చేసిన త్యాగాల ఫలితాలను మీరే అనుభవించాలి నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను'అని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

**సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో అమరావతి ప్రాజెక్టు నిర్మాణం**

'ఫేజ్-1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు, భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు, వేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. మీకు రెట్టింపు గౌరవం దక్కేలా రెట్టింపు ఫలాలు అనుభవించేలా మేము చేస్తాం'అని సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా కల్పించారు. 'హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ. లక్ష ఉండేది, ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం, విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలి. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

**పరిపాలనకు కేంద్రబిందువుగా అమరావతి**

'అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రార%శీ%భం కావాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 'అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం, విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం, హ్యాండ్ హోల్డింగ్ ఇస్తాం. ఒకసారి జరిగిన తప్పుకు రైతులు, నేను, రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం మీరంతా సహకరించాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు.

**నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసం, వారి భవిష్యత్ కోసమే**

'నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసం, వారి భవిష్యత్ కోసమే. విశాఖలో కూడా అద్భుతంగా అభివృద్ధి జరుగుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది'అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. 'రాజధాని అమరావతి ఫౌండేషన్ చాలా స్ట్రాంగ్ గా ఉంది, దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం'అని సీఎం చెప్పుకొచ్చారు. 'రాజధాని అభివృద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. త్వరలో అమరావతి రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా అమరావతి రైతులను మరిచేదే లేదు ఎలాంటి అనుమానం అక్కర్లేదు. అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందాం. సీఆర్డీఏ భవనం ప్రారంభం మన అభివృద్ధి యాత్రకు ఆరంభం'అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ గారు, పొన్నూరు ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర , కొలికపూడి శ్రీనివాసరావు , వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ సరికొత్త వ్యూహం

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్దానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్దానికసంస్దల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపోతే , చేసిందంతా వృథా అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళుతోంది. ఏం చేద్దాం, సుప్రీం కోర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా పీసీసీ చీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్దానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది.

**రిజర్వేషన్లపై 16వ తేదీన మంత్రివర్గ సమావేశం**

ఎస్సీ 15, ఎస్టీ 10,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వేషన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధ్హారంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్దతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్ధించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్దానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.

**మేము ఏం చేయాలో చెప్పండి - ఈసీ**

రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్దానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్దానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# దీపావళికి క్రెడిట్ కార్డ్ ఆఫర్లు- ఈ ట్రాప్‌లో పడ్డారో ఇక అంతే సంగతులు- జర జాగ్రత్త!

దీపావళి సమీపించిన వేళ ఈ-కామర్స్ వేదికల్లో ఆఫర్ల వెల్లువ- క్రెడిట్ కార్డ్‌తో ఎడాపెడా కొనేస్తే అప్పుల ఊబి ఖాయం- పైగా పొంచి ఉన్న ఫేక్ ఈ-కామర్స్ వెబ్‌సైట్లు : దీపావళి పండుగ (అక్టోబరు 20న) సమీపిస్తున్న వేళ ప్రముఖ ఈ-కామర్స్ వేదికల్లో ఆఫర్ల ధమాకాలు వినిపిస్తున్నాయి. అదిరిపోయే తగ్గింపు ధరలు, భారీ రాయితీలతో సేల్స్ మొదలయ్యాయి. ఈ తరుణంలో క్రెడిట్ కార్డ్ ఉంది కదా అని ఏదిపడితే అది కొనేశారో, ఆ తర్వాత చుక్కలు కనిపించడం ఖాయం. 'నో కాస్ట్ ఈఎంఐ'పై ఇస్తున్నారు కదా అని మొత్తం క్రెడిట్ లిమిట్‌ను వాడేసి వస్తువులను కొంటే అప్పుల ఊబి తప్ప ఇంకేమీ మిగలదు. లిమిటెడ్ రేంజులో షాపింగ్ చేసినా, కొనబోయే వస్తువు ధర గురించి అన్నిచోట్లా ఆరా తీయాలి. ధరను బాగా పెంచి 'నో కాస్ట్ ఈఎంఐ'పై ఇస్తున్నారా అనే దానిపై క్లారిటీకి రావాలి. ఇంతకీ ఈ దీపావళి సీజన్‌లో క్రెడిట్ కార్డు ఆఫర్ల విషయంలో ఎలా స్పందించాలి? క్రెడిట్ కార్డును స్మార్ట్‌గా, పొదుపుగా వినియోగించడం ఎలా? సైబర్ కేటుగాళ్లు విసిరే ఫేక్ ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, ఫిషింగ్ లింక్‌ల వలలో చిక్కుకోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఈ కథనంలో తెలుసుకుందాం.

క్రెడిట్ కార్డ్ ఆఫర్ ట్రాప్‌లలో పడొద్దు!

1. నో-కాస్ట్ ఈఎంఐ

నో కాస్ట్ ఈఎంఐ అనేది ఒక అపోహ మాత్రమే. ఈ ఆఫర్ చూడటానికి లాభదాయకంగా కనిపిస్తుంది. నో కాస్ట్ అంటే జీరో కాస్ట్ అని మనం భావిస్తాం. వాస్తవానికి ఇలాంటి ఆఫర్‌తో విక్రయించే వస్తువుల ధరలను అప్పటికే పెంచుతారు. ప్రాసెసింగ్ ఫీజును కూడా వస్తువు ధరలోనే కలుపుతారు. చివరకు ఇదే వస్తువును 'నో కాస్ట్ ఈఎంఐ'పై ఇస్తామని ప్రకటిస్తారు. ఈ ఆఫర్ ద్వారా మనం కొనే వస్తువుకు సంబంధించిన ఈఎంఐలను కొన్ని నెలల పాటు చెల్లించాలి. ఈ అప్పు తీరే వరకు మన నెలవారీ ఆదాయంపై గణనీయంగా భారం పెరుగుతుంది. ఒకవేళ ఏదైనా ఈఎంఐ మిస్ అయితే భారీగా వడ్డీని వడ్డిస్తారు.

2. క్రెడిట్ లిమిట్

కొందరి వద్ద ఒకే క్రెడిట్ కార్డు ఉంటుంది. పలువురి వద్ద ఒకటికి మించి క్రెడిట్ కార్డులు ఉంటాయి. ఎక్కువ కార్డులున్న వారు, ఒకే కార్డుతో మొత్తం ఆన్‌లైన్ షాపింగ్ చేయకూడదు. ఒక్కో కార్డుతో ఒక్కో షాపింగ్ ఖర్చును చెల్లించాలి. తద్వారా అన్ని కార్డులలో క్రెడిట్ లిమిట్ వినియోగ నిష్పత్తి సముచితమైన నిష్పత్తిలో ఉంటుంది. కార్డులోని క్రెడిట్ లిమిట్‌లో 40 శాతానికి మించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఖర్చు చేయకండి. ఒకవేళ అంతకుమించి ఖర్చు చేస్తే క్రెడిట్ స్కోర్ డౌన్ అవుతుంది. మీ అప్పులు భారీగా పెరిగిపోయినా క్రెడిట్ స్కోర్ ప్రతికూలంగా ప్రభావితం అవుతుంది. భవిష్యత్తులో అప్పులు దొరకడం కష్టతరం అవుతుంది.

3. చక్రవడ్డీ, రీపేమెంట్‌లో జాప్యం

క్రెడిట్ కార్డు ద్వారా ఖర్చులు చేశాక, ప్రతినెలా సకాలంలో ఈఎంఐ చెల్లించాలి. లేదంటే బ్యాంకులు సగటున 30 నుంచి 45 శాతం దాకా వార్షిక వడ్డీతో పాటు లేట్ ఫీజును విధిస్తాయి. ఈ నెగెటివ్ అంశాలన్నీ మన సిబిల్ రిపోర్టులో దాదాపు ఏడేళ్ల పాటు నమోదై ఉంటాయి. అందుకే క్రెడిట్ కార్డుకు సంబంధించిన 'మినిమం అమౌంట్' కంటే 'ఫుల్ అమౌంట్'ను చెల్లించడానికే ప్రయారిటీ ఇవ్వండి. ఫలితంగా మీ క్రెడిట్ స్కోరు మెరుగుపడుతుంది. క్రెడిట్ ప్రొఫైల్ ఆరోగ్యవంతంగా కనిపిస్తుంది.

4. నగదు విత్‌డ్రాల దుర్వినియోగం

కొంతమంది క్రెడిట్ కార్డుల నుంచి నగదును విత్‌డ్రా చేస్తుంటారు. ఈ విధంగా డ్రా చేసే డబ్బులపై సత్వరం భారీ వడ్డీతో పాటు 2 నుంచి 3 శాతం లావాదేవీ ఫీజును బ్యాంకు విధిస్తుంది. అత్యవసరాల్లో మాత్రమే క్రెడిట్ కార్డు నుంచి డబ్బులు విత్‌డ్రా చేయాలి. షాపింగ్ కోసం ఈ పని చేయడం కరెక్ట్ కాదు.

## రాహుల్ గాంధీకి సుప్రీంలో చుక్కెదురు

రాజ్యాంగబద్ధమైన, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు విఘాతం కలిగిందని పిటిషనర్ వాదించారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంటరీ సీటులోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో వేలాది నకిలీ, చెల్లని, కల్పిత ఎంట్రీలు గుర్తించబడ్డాయని ఆరోపించారు. ఇది ఒక వ్యక్తి, ఒక ఓటు అనే సూత్రాన్ని దెబ్బతీస్తుందని అన్నారు.

రాహుల్ గాంధీ ఇటీవల ఈ ఓట్ చోరీ ఆరోపణలు చేశారు. బీజేపీ, ఎలక్షన్ కమిషన్ కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అంతేకాకుండా ఇలా చోరీ చేసిన ఓట్లతోనే ఎన్డీఏ సర్కార్ ఏర్పడిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇక కొందరు వ్యాపారవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును చోరీ చేయాడనికి బీజేపీ ప్రయత్నిస్తోందంటూ ధ్వజమెత్తారు. త్వరలో బిహార్‌లో జరగబోయే ఎన్నికల్లోనూ ఇలాగే ఓట్లు దొంగిలించడానికి కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. ఓటు చోరీ చేయడంలో మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలలో ఎన్డీయే కూటమి సక్సెస్ అయిందని కానీ బిహార్‌లో మాత్రం బీజేపీ, ఎన్నికల సంఘాన్ని ఒక్క ఓటు కూడా దొంగిలించబోనివ్వమి అన్నారు.

**పక్కా ఆధారాలు ఉన్నాయి..**

ఇటీవల మరోసారి ఓట్ల చోరీ అంశంపై సంచలన ఆరోపణలు చేశారు రాహుల్ గాంధీ. సెంట్రల్ సాఫ్ట్‌వేర్ సాయంతో లక్షల మంది పౌరుల పేర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని ఆరోపించారు. ఈ ఆరోపణలన్నీ తాను పక్కా 100 శాతం ఆధారాలతో చేస్తున్నానని వెల్లడించారు. అయితే రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఆరోపణలను ఎలక్షన్ కమిషన్ ఎప్పటికప్పుడూ ఖండిస్తోంది.

## ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

' సభకు రావాలని ప్రధానిని ఆహ్వానించారు. అసలాగే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరుగనున్న "సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ 2025" కు కూడా ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ విశాఖలో ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ కు ఢిల్లీలో అవగాహన ఒప్పందం జరుగనుంది. దాదాపు 480 ఎకరాల్లో రూ.87,520 కోట్ల పెట్టుబడి రైడెన్ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. జిల్లాలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం పరిధిలో మూడు అతి పెద్ద డేటా సెంటర్లు రానున్నాయి. ఇందుకు అవసరమైన భూమిని గూగుల్ సంస్థే ఏపీఐఐసీ నుంచి కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్‌కు సింగపూర్ లేదా వారికి అనువైన ఇతర ప్రాంతాల నుంచి సముద్రగర్భం ద్వారా కేబుల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ కారణంగా మరిన్ని డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. విశాఖ ఏఐ స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందనుంది. దీని ద్వారా మొత్తం రూ.1,27,181 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 78,771 మంది ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా.

## రూ.3 లక్షలు తిరిగి ఇచ్చేలా ఆదేశించండి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం విధానం ప్రస్తుతం న్యాయ వివాదాల్లోకి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మద్యం పాలసీపై హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఈ వివాదం ప్రధానంగా దరఖాస్తు రుసుము గురించి ప్రస్తావించారు. అంతే కాకుండా దరఖాస్తు చేసుకున్న డబ్బులను తిరిగి చెల్లించాలని కూడా అందులో పేర్కొన్నారు. ఈ రెండు అంశాల చుట్టూ ఈ పిటిషన్ కేంద్రీకృతమై ఉంది. అనిల్ కుమార్ అనే వ్యక్తి తెలంగాణ హైకోర్టులో ఈ పిటిషన్‌ను వేశారు. ఒక్కో మద్యం దుకాణం దరఖాస్తుకు రూ. 3 లక్షల భారీ రుసుమును నిర్ణయించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లాటరీలో ఒకవేళ షాపు దక్కకపోతే ఈ రూ. 3 లక్షలు ఎక్సైజ్ డిపార్ట్ మెంట్‌కు వెళ్లిపోతాయని, దరఖాస్తుదారులకు ఈ డబ్బును తిరిగి చెల్లించేలా అబ్కారీ శాఖను ఆదేశించాలని పిటిషనర్ కోర్టును విజ్ఞప్తి చేశారు. ఇది దరఖాస్తుదారులకు అన్యాయం చేస్తుందని ఈ విధానం సమంజసం కాదని పిటిషన్‌లో ప్రస్తావించారు. కొత్త మద్యం విధానంపై తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కూడా పిటిషనర్ కోరారు. ఉన్నత న్యాయస్థానం ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుని అబ్కారీ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసింది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని నిర్ణయించింది. మద్యం పాలసీ నియమ నిబంధనలు, రుసుము విధానాలపై సమాధానం ఇవ్వాల్సిందిగా కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

ప్రతి రెండేళ్లకోసారి రాష్ట్ర ప్రభుత్వం మద్యం పాలసీని సవరిస్తుంది. ఈసారి దరఖాస్తు రుసుమును పెంచడం అనేది అనేకమందికి ఆర్థిక భారం పెంచుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించకపోవడం వెనుక ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏంటంటే అనవసరమైన దరఖాస్తులను తగ్గించడం, ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంగా ఉంటుంది. అయితే న్యాయస్థానం ఈ రుసుము సరైనదా, న్యాయబద్ధమైందా అనే అంశాన్ని పరిశీలించనుంది. హైకోర్టు తీర్పు ఈ మద్యం విధానం అమలుపై కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది.

## నాపై ఫిర్యాదు చేయడానికి ఏమిలేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)మంత్రి కొండా సురేఖతో విభేదాలపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. మేడారం జాతర కాంట్రాక్టు పనులను పొంగులేటి తన సొంత కంపెనీకి ఇచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కొండా దంపతులు ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పొంగులేటి స్పందిస్తూ వివరణ ఇచ్చారు. తన గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. తాను రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయడానికి అసలు విషయమేముందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఇద్దరూ సమ్మక్క, సారక్కల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు. మేడారం అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటామని అన్నారు. ఎంత ఖర్చైనా మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

## గోపన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళ్దాం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన భర్త మాగంటి గోపీనాథ్‌ను తలుచుకుని కంటతడి పెట్టారు. రహమత్‌నగర్‌లో జరిగిన నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో వేదికపై ఆమె ప్రసంగిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలు తమ కుటుంబాన్ని సొంత కుటుంబంగా భావిస్తున్నారని ఆమె అన్నారు. ఆమె ప్రసంగిస్తుండగా అభిమానులు 'జై గోపీనాథ్' అంటూ నినాదాలు చేశారు. "గోపన్న అంటేనే జనం, జనం అంటేనే గోపన్న. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను గోపీనాథ్ కుటుంబ సభ్యులుగా భావించేవారు. ఈరోజు ఆయన కోసం కుటుంబం తరలి వచ్చింది. ఆయన పైనుండి చూస్తూనే ఉంటారు. మనమందరం కలిసి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళదాం. నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా భావించండి. గోపీనాథ్ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించేవారు" అని ఆమె పేర్కొన్నారు.

## లాటరీపై జీఎస్టీ పెంపు పెద్ద దెబ్బ- నష్టపోయినప్పటికీ టికెట్ ధరను పెంచం: కేరళ సీఎం

: లాటరీ టిక్కెట్లపై వస్తు సేవల పన్ను జీఎస్టీని ఒకేసారి 28% నుంచి 40%కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య కేరళ లాటరీ రంగానికి తీవ్ర దెబ్బ తగిలిందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక శాఖ, జీఎస్టీ కౌన్సిల్ రేటును పెంచకుండా ఉండాలని తాను, ఆర్థిక మంత్రి పదే పదే అభ్యర్థించామని, కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతికూల వైఖరిని అవలంబించిందని ముఖ్యమంత్రి అన్నారు.అయితే, రాష్ట్ర ప్రభుత్వం లాటరీ వ్యాపారంపై ఆధారపడిన సాధారణ ప్రజల జీవనోపాధిని కాపాడటానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దీనివల్ల ఆదాయ నష్టం ఉన్నప్పటికీ, ప్రభుత్వం ప్రస్తుత టికెట్ ధరను ఎటువంటి పెరుగుదల లేకుండా రూ.50 వద్ద కొనసాగించాలని నిర్ణయించిందని తెలిపారు. జీఎస్టీని 28% నుంచి 40%కి పెంచడం వల్ల ప్రభుత్వం లాటరీ టికెట్‌కు రూ.3.35 ఆదాయాన్ని కోల్పోతుంది, అంటే డ్రాకు దాదాపు రూ.3.35 కోట్లు తగ్గుతుంది.టికెట్ ధరను పెంచకుండా ఉండటానికి, ప్రభుత్వం తన కార్యాచరణ మిగులు, ఏజెంట్ డిస్కౌంట్లు, ఏజెన్సీ బహుమతులు బహుమతి నిధిలోని భాగాలను తగ్గించింది. ప్రస్తుతం మొత్తం అమ్మకాల ఆదాయంలో 60% బహుమతి డబ్బుగా పంపిణీ చేస్తున్నారు. అమ్మకాలు తగ్గినందున బహుమతి చెల్లింపు కూడా స్వల్పంగా తగ్గింది. ఏజెంట్ డిస్కౌంట్లు, ఏజెన్సీ కమీషన్ల నిర్మాణంలో మార్పులను కూడా ప్రభుత్వం సమీక్షిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు.కేంద్రం అమలు చేసిన జీఎస్టీ సవరణ లాటరీ రంగంపై ఆధారపడిన కార్మికులు, కుటుంబాలపై ప్రతికూల ప్రభావం చూపకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా కేరళ జీవన ప్రమాణాలను పెంచే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం నవ కేరళ పౌర ప్రతిస్పందన కార్యక్రమం అనే పెద్ద ఎత్తున భాగస్వామ్య అధ్యయన కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025

# అవస్థలుపడుతున్న కిడ్నీ బాధితులు..!!

**- జూలూరుపాడులో డయాలసిస్ కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి.**

**- డయాలసిస్ సకాలంలో అందక మరణిస్తున్న పేద ప్రజలు.**

**- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 13: పేద ప్రజలకు సకాలంలో డయాలసిస్ సరైన సమయంలో అందక కిడ్నీ బాధితులు అవస్థలుపడుతున్నారని. మండలం లో కిడ్నీ వ్యాధిన పడి 50 మంది డయాలసిస్ పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కేంద్రం కొత్తగూడెం వెళితే బెడ్లు ఖాళీగా లేవని, ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని బెడ్లు కొరత ఉందని, డయాలసిస్ బాధితులను వెనక్కి తిప్పి పంపుతున్నారని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా విమర్శించారు. జూలూరుపాడ్ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లు మండల వ్యాప్తంగా అధికంగా ఉన్నారని, సరైన సమయంలో డయాలసిస్ అందక గత 3 సంవత్సరాల కాలంలో 12 మంది చనిపోయారని మండల వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా లేని కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో సేవలు పొందక మంచానికి పరిమితం అవుతున్నారని, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ కేంద్రం కోసం స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ సంబంధిత అధికారులతో, మాట్లాడి ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం కోసం కృషి చేయాలని కోరారు.

# బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆర్థిక భరోసా

**- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**

**- జగ్గారావుపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని జగ్గారావుపల్లి గ్రామంలో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమవారం బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఏడుగురు మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల వద్దకే పాలన కొనసాగుతోందని,బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆర్థిక భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు,లబ్ధిదారులు,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై సుంకె రవిశంకర్ ఆగ్రహం

**బోయినిపల్లి మండల కేంద్రంలో "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ, "హామీలు నెరవేర్చకుండా అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి" అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, కాంగ్రెస్ బాకీ కార్డులు చూపించి బాకీలు చెల్లిస్తేనే ఓట్లు వేయాలని సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య, మండల ప్రధానకార్యదర్శి గుంటి శంకర్,ముద్దం రవీందర్ గౌడ్,కొంకటి శేఖర్,నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,సత్తినేని మాధవ్,ఎమిరెడ్డి మల్లారెడ్డి,కన్నం సాగర్,చిందం రమేష్,నందయ్య,తదితర మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండల రైతులకు పోలీస్ విజ్ఞప్తి



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి కావున రైతులెవరు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని తెలిపినారు. ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరబెట్టిన ధాన్యం కారణంగా ప్రమాదాలు జరిగితే అట్టి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై కె . రాహుల్ రెడ్డి తెలిపినారు.

# పత్తి రైతుల ఆశలు ఆవిరి..!!

**- పంట చేతికొచ్చే సమయంలో కురుస్తున్న భారీ వర్షాలు.**

**- పొలాల్లో నీళ్లు నిలిచి తడిసి ముద్దై ఎర్రబారుతున్న పత్తి.**

**- ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనాలని రైతన్నల వినతి.**







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 13: ఎన్నో ఆశలతో సాగు చేసుకుని పత్తి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాలు నిండా ముంచేశాయి. అధిక తేమతో విజృంభిస్తున్న తెగుళ్లతో కష్టాలు నష్టాలతో రైతులు విల విలాడుతున్నారు. చెట్లపైనే కాయలు కుళ్లిపోతున్నాయి. తీసేందుకు సిద్ధంగా ఉన్న తెల్ల బంగారం నేలపాలవుంటుంది. పత్తి పంట రంగు మారిపోవడంతో రైతు కుదేలవుతున్నాడు ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాల్లో పత్తి దిగుబడి తగ్గిపోతుందని రైతు ఆవేదనవ్యక్తం చేస్తున్నాడు. భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జూలూరుపాడు మండలంలో ప్రధాన వాణిజ్య పంటలో ఒకటి పత్తి పంట. గత కొన్నిరోజులుగా ఏకధాటిగా ఈ ప్రాంతంలో కురుస్తున్న వర్షానికి పత్తి పంట ఎర్రబారుతుంది. కాయలు నేలపాలవుతున్నాయి. దుక్కులు దున్ని పంటను వేసిన నాటినుండి ఎరువులు, కలుపు తీసుకొని నిరంతరం పంటను కాపాడుకోవడానికి రైతులు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం పత్తి పంట చేతికొచ్చే దశలో ఈ వర్షాలకు కాయలు నేలపాలవుతున్నాయి. రైతు చూస్తుండగానే అవి పనికి రాకుండా పోవడంతో దుఃఖంతో చూడడమే తప్ప ఏమీ చేయలేని స్థితిలో ఉన్నాడు. ఎకరానికి రూ.20 నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి వాటిని చంటి పిల్లలాడిలా చూసుకుని నిరంతరం వాటిలో కలుపు తీసుకొని ఎరువులను, మందులను పిచికారీ చేస్తూ ఎప్పటికప్పుడు వాటిని శుభ్రంగా చూసుకొని పంట చేతికి వచ్చి రూపాయి తిందామన్న సమయంలో ఇటువంటి పరిస్థితులు దాపురించడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా నిరంతరం అధిక వర్షాలు పడడంతో పంట చేలల్లో నీళ్లు నిల్వ ఉండడంతో ఆ పంట పూర్తిగా పాడై ఎర్రబారిపోతుంది. దీంతో వర్షం తగ్గినా కూడా ఈ పంట పనికిరాకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్ట ప్రాంతాల్లో ఉండే పత్తి పంటలో నీళ్లు చేరకపోయినా ఈ అధిక వర్షాలతో మొగ్గ, కాయలు కింద పడి కుళ్ళిపోతున్నాయని, దీని ద్వారా తెగుళ్లు కూడా అధికంగా వ్యాప్తి చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరాకు పది క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉన్నా అకాల వర్షాలతో మూడు నుంచి నాలుగు క్వింటాలు కూడా రాదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుళ్లిపోయిన కాయలను తెచ్చి ఆరబెట్టి వాటిని రంగు మారిన పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# ఆలయ అభివృద్ధి పనులు కొనసాగిస్తూనే దర్శనాన్ని కల్పించాలి

**- రాజన్న దర్శన భాగ్యాన్ని నిలిపివేయొద్దు**

**-భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ పరిసరాల్లోనే భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించాలని సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో రాజన్న ఆలయ ఈఓ రమాదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ దర్శన నిషేధాన్ని వెంటనే రద్దు చేసి, అభివృద్ధి పనులతో పాటుగా ఆలయ పరిసరాల్లోనే భక్తులకు దర్శనాన్ని కల్పించాలని, ప్రభుత్వం భక్తులను వేరే చోటికి వద్దకు పంపించటం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని వారు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఈఓ కు సమర్పించిన వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన గోపితో పాటుగా ఎర్రం మహేష్,లింగంపల్లి శంకర్, పొన్నాల తిరుపతి రెడ్డి,బర్కం లక్ష్మి, రాగుల రాజిరెడ్డి, కర్నె హరీష,రజిత,జూకంటి అఖిల్,రాపల్లి శ్రీధర్,రేగుల సంతోష్ బాబు,నామాల శేఖర్, వంతడుపుల సుధాకర్, రేగుల శ్రీకాంత్,శేఖర్,తదితర భాజపా నేతలు పాల్గొన్నారు.

# కాలనీని మరింతగా అభివృద్ధి చేస్తాం

**- అధ్యక్ష, కార్యదర్శులు నరేష్ గౌడ్, నాగిరెడ్డి**

**- హెూరాహెూరీగా సాగిన బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రత్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ**

**- ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు, కాలనీ ప్రజలు**

**- కాలనీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్ష నరేష్, కార్యదర్శి నాగిరెడ్డి**



మేడిపల్లి (ప్రశ్న న్యూస్) పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలందరి సహకారంతో శక్తివంచన లేకుండా కాలనీ ని అన్ని విధాలుగా మరింతగా అభివృద్ధి చేస్తామని, కాలనీ సభ్యుల ఐక్యతే ముఖ్యమని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రావు నాగిరెడ్డి, కోశాధికారి మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పీర్జాదిగూడ నగర పరిధిలోని 5వ డివిజన్ బీపీఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ లో అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో కాలనీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా మునుకుంట్ల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రావు నాగిరెడ్డి, కోశాధికారిగా మునుకుంట్ల ప్రదీప్ గౌడ్ తమ ప్రత్యర్థులపై అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలుపొందారు. గెలుపొందిన కాలనీ కమిటీ సభ్యులను వివిధ పార్టీల నాయకులు కాలనీ ప్రజలు, మహిళలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి పర్వతాపూర్ గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. శబరి గార్డెన్ వద్ద బాణాసంచా కాల్చుతూ ఆనందోత్సాహాలతో మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... కాలనీలో ఐక్యత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రతి ఒక్కరి సహకారంతో పెండింగ్లో ఉన్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలనీలో సీసీ కెమెరాలు, హైమాస్ట్ లైట్లు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరం కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఏది ఏమైనా కాలనీ ప్రజల సమిష్టి కృషి పట్టుదల క్రమశిక్షణతో ఎన్నికలు జరిగాయని కాలనీ అడహాక్ సభ్యులందరికీ, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కమిటీ పదవీకాలం 3 సంవత్సరాలు ఉంటుందని కాలనీని మరింతగా అభివృద్ధి చేయాలని అడహాక్ కమిటీ సభ్యులైన ఎస్. సత్యనారాయణ, చేగూరి కుమార్, సిద్దేశ్వర్, ఎం. సదానందం లు పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా క్రమశిక్షణతో ఎలాంటి విభేదాలు లేకుండా ఎన్నికలు నిర్వహించిన అడహాక్ కమిటీ సభ్యులను నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రశంసించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మునుకుంట్ల సహదేవ్ గౌడ్, దుబ్బాక వెంకటేష్ గౌడ్, బద్దం మల్లారెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, జైహింద్ గౌడ్, శ్రీను నాయక్, 5వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునుకుంట్ల కిరణ్ గౌడ్, చిలుముల అంజిరెడ్డి, మర్రి అంజిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, గూడెం సత్యనారాయణ, 3, 4, 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు బొడిగె ఉదయరాజు గౌడ్, యాసారం నగేష్, ముదిగొండ రమేష్, మర్రి జంగారెడ్డి, దుబ్బాక బిక్షపతి, యాసారం వెంకటేష్, మునికుంట్ల సునీల్, రాజీవ్, యాదగిరి, సందీప్, దుబ్బాక వినోద్, విక్రం, సందీప్, రవిచంద్ర, ఎర్ర నరసింహ, బొడిగె సాయి, బొడిగె రాజు, కాలనీ సభ్యులు గోవుల కృష్ణ, ప్రసాద్, నగేష్ గుప్తా, ఎస్. సుధాకర్, ఆర్. వేణు, ఎఫ్. రామకృష్ణ, ఎం వెంకటేష్, జలంధర్ రెడ్డి, రవీందర్, ప్రభాకర్, మన్నే. మహేష్, వివేక్ రెడ్డి, శేఖర్, సుధాకర్, రాజు, మురళి అచ్యుతారావు, కే. రాము, జె రాజేష్, ఇస్మాయిల్, ఎస్. పరమేష్, కాలేరు కృష్ణ, జగన్నాథ్ శర్మ, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎస్ఈ శ్రీనివాసచారి..

తల్లాడ, అక్టోబర్13 (ప్రశ్నన్యూస్) : మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని సోమవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి వినగుర్తి శ్రీనివాసాచారి పరిశీలించారు. అన్నారుగూడెం గ్రామానికి ప్రత్యేక విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు అయింది. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ నిర్మించే స్థలాన్ని పరిశీలించి నిర్ధారించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెం గ్రామ రైతులతో నాయకులతో సబ్ స్టేషన్ ను అనువైనదా.. కాదా అని అడిగి తెలుసుకుని నిర్ధారించారు. ఈ సబ్ స్టేషన్ వల్ల చుట్టుపక్కల పరిసర గ్రామాలకు లో వోల్టేజ్ ఓవర్ లోడ్ సమస్య ఉండదు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారులతో పాటు నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఆపతి రామారావు, ఎల్లంకి వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025

# కమల పై అత్యాచారానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కటినంగా శిక్షించాలి

### మహిళలకు సమాజం లో రక్షణ కరువు
### కమల కుటుంబాన్ని
### దుకోవాలని సీపీఎం డిమాండ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ మండలం సంగాయిగుడి తండాకు చెందిన కమల పై అత్యాచారానికి పాల్పడిన దుండగులను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కటినంగా శిక్షించాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన కమల కుటుంబాన్ని సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ, కార్యదర్శి వర్గ సభ్యులు కె.మల్లేశం పార్టీ సభ్యులు దుర్గ పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ అక్టోబర్ 10 వ తేదీన ఉదయం అడ్డ కూలికి వెళ్లిన కమల కు పని చేయడానికి కూలి పని ఉందని కొంత మంది దుండగులు ఆమెను ద్విచక్ర వాహనాల పై తీసుకెళ్లి అత్యాచారం చేసి దారుణంగా కొట్టి చంపడం తో 11 వ తేదీన మధ్యాహ్నానికి శవమై తేలిందని ఆమె అన్నారు. కమల కుటుంబం ఒక గిరిజన మహిళ. చాలా నిరుపేద కుటుంబం. కమల కు 5 మంది సంతానం. పిల్లలు అందరూ చాలా చిన్నపిల్లలున్నారన్నారు. చిన్నమ్మాయి రెండున్నర సంవత్సరాలు ఉన్నాయి. కమల రోజు కూలి పని చేసి వచ్చిన కూలి డబ్బులతో పిల్లలకు తిండి పెట్టి కుటుంబాన్ని పోషించేది అన్నారు. కమల పై అత్యాచారం జరిగి 4 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం దుండగులను గుర్తించి పట్టుకోలేదన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని వెంటనే కమల పై దాడికి పాల్పడిన ,ఆమె చావుకు కారణ మైన దుండగులను ప్రభుత్వం వెంటనే గుర్తించి కటినంగా శిక్షించాలనీ ఆమె డిమాండ్ చేశారు. కూలి పనులకు వెళ్ళి పొట్ట నింపుకునే ,కుటుంబాన్ని పోషించి మహిళలకు సమాజం లో రక్షణ లేదన్నారు. కమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమల కు కనీసం ఇల్లు కూడా లేదన్నారు. పూరి గుడిసె ఉంటే అది ఈమధ్య కాలంలో కురిసిన భారీ వర్షాల వల్ల కూలిపోయిందన్నారు. ప్రస్తుతంటాపర్ కాగితాలతో కప్పిన టెంపర్ వేర్ గా వేసిన గుడారం ఉందన్నారు. ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడం లో విఫలమైందన్నారు. కమలకు న్యాయం చేయాలని,ఆమె పిల్లల కు ,ప్రభుత్వమే చదివించాలని,కుటుంబాన్ని ఆదుకోవాలని ,ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లు కు ఇసుక కొరత లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తానికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎం డి సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతను ఓదార్చిన మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) సోమవారం జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో భారత రాష్ట్ర సమితి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లు హాజరై జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ భర్త గోపీనాథ్‌ను తలుచుకొని కంటతడి పెట్టారు, భావోద్వేగానికి గురుయ్యారు. ఈ సమావేశానికి హాజరైన పద్మ దేవేందర్ రెడ్డి మాగంటి. సునీతను ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని మాగంటి సునీతకు సూచించారు.

## బిఆర్ఎస్ మోసాల పార్టీ

### మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సబ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ మోసాల పార్టీ అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సబ్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 10 ఏళ్లలో 2014 నుండి 2023 వరకు తెలంగాణ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పు చేసిందని బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చిన మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ మొదటి మోసం దళిత సీఎం రెండవ మోసం డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు ఇస్తామని చెప్పి ఐదు లక్షల 70 వేల ఇండ్లకు కేవలం 63000ఇండ్లు ఇచ్చి ప్రజలకు మోసం చేసిందన్నారు, రాష్ట్రం ఏర్పడగానే దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి పదవి కేసీఆర్ అలంకరించి దళితులందరికీ మోసం చేశారని ఆయన విమర్శించారు, దళిత బంధు 38వేల మందికి మాత్రమే ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదన్నారు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 రూపాయలు చెప్పి ఇచ్చింది సున్నా మాత్రమే అని, ఇంటికో ఉద్యోగం అని, దళితులకు మూడెకరాల భూమి, మైనార్టీల రిజర్వేషన్ 12 శాతం అసెంబ్లీలో బిల్ పాస్ చేసి పార్లమెంటులో ఉందని మైనార్టీలను మోసం చేసింది.

## జీఓ 9 చెల్లదని హై కోర్టు స్టే- బీసీ వర్గాలు ఆగ్రహంతో ఈనెల 18 న బంద్ కు పిలుపు

### - చెల్లని జీఓలతో రాజకీయ ప్రయోగం వద్దు
### - బీసీ సాధికారత సంఘం ఉమ్మడి జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్



వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాలపై 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 హైకోర్టు ద్వారా స్టే విధించటంతో బీసీ వర్గాల్లో నిరాశ నెలకొంది. గత 14న బందుకు పిలుపు ఇచ్చినప్పటికీ, ఈసారి జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్ర స్థాయి బంద్ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్–ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఓ 9 ద్వారా బీసీ వర్గాలకు రిజర్వేషన్ల కలలపై ఆశలు ఏర్పడినప్పటికీ,కోర్టు స్టే కారణంగా ఈ ఆశలు నిరాశగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం సుప్రీంకోర్టులో ప్రత్యేక లీవ్ పిటిషన్ దాఖలు చేయబోతున్నందున, బీసీ వర్గాల్లో మళ్లీ ఉత్కంఠ నెలకొన్నట్లు అన్నారు. అంగీకరించకపోవడంపై వ్యాఖ్యానిస్తూ, పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ, కేంద్ర స్థాయిలో బీసీ రిజర్వేషన్లను ప్రోత్సహించే ప్రయత్నాలు సరిగా జరగడం లేదని, అఖిలపక్ష సమావేశం, బీసీ జేఏసీ భేటీ ద్వారా "రిజర్వేషన్ల సాధన సమితి" ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వివరాల్లో, రాష్ట్రంలో బీసీల వాటా 56.33 శాతం ఉన్నప్పటికీ, రిజర్వేషన్లపై వ్యతిరేకులు రాజకీయ కుట్రలతో కోర్టును ఆశ్రయించి 42 శాతం రిజర్వేషన్లపై స్టే తీసుకొచ్చారని, దీని వల్ల బీసీ బిడ్డలకు నోటికాడి ముద్దను లాగేసినట్లు ఆయన అభివర్ణించారు. ఈ నేపథ్యంలో, బీసీ వర్గాలు 18న బంద్‌లో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పొలాస నరేందర్ పిలుపునిచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ హరిత



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.హరిత దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 48, పంచాయితీ రాజ్ శాఖకు 11, ఎస్పీ కార్యాలయానికి 5, ఉపాధి కల్పనాశాఖకు 4, సిరిసిల్ల మున్సిపాలిటీ, విద్యా శాఖకు 3 చొప్పున, పౌరసరఫరాలు, మత్స్య, వైద్యారోగ్య, రవాణా, సంక్షేమ, వేములవాడ మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వేముల శ్రీకాంత్ చూపిస్తున్న అంకితభావం ఆయన సేవలకు నిదర్శనం



### - ప్రతీ ఉపాధ్యాయుడి కృషి మన భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దడంలో అత్యంత కీలకమైంది
### - చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు : సి.రామరాజు
### - మండల పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పలువురు ఉపాధ్యాయుల సేవలను గుర్తించి,ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసుకొని మండలంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం "చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ" ఆధ్వర్యంలో, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి చెన్నమాధవుని రామరాజు నేతృత్వంలో సోమవారం స్థానిక వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. సన్మాన కార్యక్రమంలో భాగంగా, బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్.జి.టి.)గా విధులు నిర్వహిస్తున్న వేముల శ్రీకాంత్ సేవలను గుర్తిస్తూ, చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సి. రామరాజు చేతులమీదుగా శాలువాతో ఘనంగా సన్మానించి, మెమొంటో అందజేశారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు రామరాజు మాట్లాడుతూ, "ప్రతీ ఉపాధ్యాయుడి కృషి మన భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దటంలో అత్యంత కీలకమైంది. వేముల శ్రీకాంత్ విధులు,పాఠశాల అభివృద్ధికి ఆయన చూపిస్తున్న అంకితభావం మనందరికీ నిదర్శనం. శ్రీకాంత్ వంటి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానం చేయడం ద్వారా, ఇతర ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల బాధ్యతను మరింత పెంచుతారు. చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, గ్రామీణ ప్రాంతంలోని విద్యాభివృద్ధికి మరింత పునాది వేసేలాచేద్దాం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు,ప్రజా ప్రతినిధులు వేముల శ్రీకాంత్ కృషిని ప్రశంసిస్తూ, సన్మాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పలువురు గ్రామస్తులు శ్రీకాంత్ కృషిని కొనియాడుతూ హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.

# నవభారత నిర్మాణము అంగన్వాడీ కేంద్రాల ధ్యేయం సిడిపిఓ జ్యోతి







ధర్పల్లి (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలోని రైతు వేదిక నందు మండలం లో ఉన్న అంగన్వాడి టీచర్లు జాతీయ పోషణ మాసం ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్వో శాంత హాజరయ్యారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు నడిపించడానికి ముఖ్య ఉద్దేశం నవభారత నిర్మాణం మంచిగా ఉండాలని పుట్టే పిల్లలు ఆరోగ్యం వంతులుగా ఉండాలని ఉద్దేశం కొద్దిగా అంగన్వాడి సెంటర్లు నిర్వహించడం జరుగుతుంద అని ఆమె అన్నారు. చిన్న పిల్లలు నుంచి మళ్ళీ తల్లులు అయ్యేంతవరకు ఈ అంగన్వాడీ కేంద్రాలు భారీ ఆరోగ్య నిర్వహణ జరుగుతుంది. కాబట్టి వాటితో పాటు ఆటలు ప్రాథమిక విద్య కూడా నేర్పిస్తారు. అందుకే అందరికీ చెప్పేది గర్భవతి అయిన తల్లి అంగన్వాడి సెంటర్లో పాల్గొంటే పౌష్టికాహారం అందిస్తారు. ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని ప్రైవేటు హాస్పిటల్ పోయి లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకునే బదులుగా అంగన్వాడి సెంటర్ల సూచనల మేరకు నడుచుకుంటే చాలు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్ సరిత,బుజ్జి, హెల్త్ సూపర్వై సమాధానం,అంగన్వాడీ టీచర్లు, గోదావరి,దమ్మున్నపేట విజయ, ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సన్ డిగ్రీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

తార్నాక(ప్రశ్న న్యూస్)విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సన్ డిగ్రీ కళాశాలను గుర్తింపు రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి వెంకటేశం ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో ఎలాంటి కోచింగ్ సెంటర్లు కానీ ఇతర రాష్ట్రాలకు చెందిన డిగ్రీ కోర్సులను నిర్వహించరాదని నిబంధన ఉన్న దానికి విరుద్ధంగా రామ్ నగర్ లో ఉన్న సన్ డిగ్రీ కళాశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా లింగయ్య విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఎంబీఏ కోర్సులు అలాగే డిప్లమా కోర్సులను నడుపుతున్నారని వెంటనే కళాశాల గుర్తింపు రద్దు చేసి, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025

## బండి సంజయ్ ప్రత్యేక చొరవతో రాజన్నాలయంలోనే భక్తులకు స్వామివారి దర్శనం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### భాజాపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్





వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనలను పరిగణలోకి తీసుకొని, రాజన్న ఆలయ పరిసరాల్లోనే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేందుకు నిర్ణయం తీసుకుందని భాజాపా వేములవాడ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేవాదాయ శాఖ అధికారులు కేంద్రంతో చర్చిస్తూ, భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం భక్తుల సౌకర్యాన్ని,మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.సాధు,సంతుల సూచనలు,మేడారం జాతర నేపథ్యంలో భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, వివాదాలాకు తలెత్తకుండా ఏకాభిప్రాయంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.అవసరమైతే ఎల్సీడీ స్క్రీన్, తాత్కాలిక ఏర్పాట్ల ద్వారా భక్తులు దర్శనం పొందేలా ఏర్పాట్లు చేయబడతాయని ప్రభుత్వం స్పష్టం చేసిందని రాపెల్లి శ్రీధర్ తెలిపారు. ఈ నేపథ్యంలో భాజపా,భక్తుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యూరియా కొరతను నివారించండి

## తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తి డివిజన్ సహాయ సంచాలకుల కార్యాలయము నందు కాంగ్రెస్ పార్టీ తరఫున రాబోవు రబ్బీ సీజన్ కు రైతులకు యూరియా కొరతను నివారించాలని శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా అంధక పక్క రాష్ట్రమైనటువంటి తమిళనాడు పల్లిపట్టు నుంచి యూరియా కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులకు పెట్టుబడులు అధికం అవుతున్నాయని కావున రాబోవు రబ్బీ సీజన్ దృష్ట్యా రైతులకు యూరియా కొరతను నివారిస్తూ రైతులను ఆర్థిక నష్టాల నుండి వారిని కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు

## తప్పనిసరి సీఐ నాగార్జున రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు రెండవ పట్టణ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా జాగ్రత్తలలో భాగంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా మందుసామాగ్రి అమ్మిన, అక్రమంగా నిల్వఉంచిన లేదా విక్రయించిన, తయారు చేసిన వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అట్లు సమాచారం తెలిసినయెడల వారు 112 కి డైల్ చేసి విషయం చెప్పగలరు లేదా దగ్గర లోని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సమాచారం తెలుపవచ్చు.వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ

## ప్రమాదంలో గాయడపడిన వ్యక్తి ని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)పట్టణ పరిధిలోని బైపాస్ లో ప్రమాదం జరగడంతో గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటు వైపు వెళ్తున్న ఎస్పీ మహేష్ బి. గితే అట్టి వ్యక్తిని గమనించి తన వాహనాన్ని అపి పైలెట్ వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి సకాలంలో తరలించి వైద్యం అందేలా చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.

## గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు

# మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు

### - పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ .2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు తాగుతున్నామన్నారు. మహబూబ్ పల్లి నుంచి తోటగోపయ్యపల్లి వయా లక్ష్మీపూర్ కు రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మించాలని కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు అడిగిన వెంటనే 2028 లోగా రోడ్డు నిర్మించి ఓట్లు అడుగుతానని శ్రీధర్ బాబు వాగ్దానం చేశారు. పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, నల్లా లు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, టీజిఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీ%శీ%ఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్, రావిక%శీ%టి సతీష్ కుమార్, కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, నాయకులు పేరవేన లింగయ్య,శ్రీరాంబట్ల శ్రీనివాస్, శ్రీపతి బానయ్య, జనగామ నర్సింగరావు, సేగ్గం రాజేష్, వోడ్నాల శ్రీనివాస్, సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయి గణేష్ అయిలి శ్రీనివాస్, హుసేన్ భీ, ఆరెల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్, ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో, ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలు లేని ట్రాక్టర్లు దొంగ ఇసుక అక్రమ రవాణా.

### మైనింగ్ అధికారులకు దొంగ ఇసుక అక్రమ రవాణా కనబడటం లేదా.

### ఇసుకను విచ్చలవిడిగా అక్రమంగా రవాణా చేస్తూ కోట్లు గడించుకుంటున్నారు .






మంథని (ప్రశ్న న్యూస్)మంథని మండలంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా గోపాల్పూర్ మానేరు వాగు నుండి దొంగతనంగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ ఇసుక దొంగల ట్రాక్టర్లను వదిలివేయకుండా కఠినమైన శిక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు రోడ్లు ధంసమైతున్నాయి యాక్సిడెంట్లు అవుతున్నాయి మరి దీనికి కారణం మైనింగ్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ వీరు ముగ్గురు కలిసి వీరి పైన చట్టపరమైన కఠిన శిక్షలు విధిస్తే ఇంకోసారి దొంగ ఇసుక అక్రమ రవాణా చేయరని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి 1. వేల్పుల అశోక్ అక్కేపెల్లి, 2. అక్కపాక శశికుమార్, గోపాల్పూర్, 3. రాచర్ల నాగరాజు, మంథని , 4. పర్శ ఓదెలు, ఖమ్మం పల్లి గ్రామం ముత్తారం మండలం, 5. పొన్నాల సురేష్ , ఖమ్మం పల్లి గ్రామం ముత్తారం మండలం 6. కటకం సదయ్య , ఖమ్మం పల్లి గ్రామం ముత్తారం మండలం లపై కేసు నమోదు చేయ నైనది. ఎవరైనా కూడా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను దొంగతనంగా అక్రమంగా రవాణా చేసినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్సై దేగ రమేష్ తెలిపారు మానేరు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ లక్షలు దన్నుకుంటున్నారని ఎన్నిసార్లు పట్టుబడిన మళ్లీ ట్రాక్టర్లను విడిచి పెడితే ఇదే తంతు కొనసాగుతుందని ఊరిలో నుండి డాక్టర్లు వచ్చేటప్పుడు చిన్న పిల్లలు రోడ్డు మీద ఆడుకుంటుంటే వారిని కూడా లెక్కచేయకుండా స్పీడ్ గా నడుపుకొని వస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనుండి అయినా అధికారులు వీరిపై దృష్టి పెట్టి ఇలాంటివి జరగకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరుచున్నారు.

# పేదల ప్రాణాల మీద కూటమి లాభాలు

### ఎన్ - బ్రాండ్ కల్తీ మద్యంతో ప్రజలారా తస్మాత్ జాగ్రత్త



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ కల్తీ మద్యం అరికట్టాలి అంటూ నినాదాలు నారా వారి సారా అరికట్టాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

నకిలీ లిక్కర్ కేసులో ఉన్న కూటమి నేతల్ని ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్.నారా వారి నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున నిరసన తెలియజేశారు.ముందుగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఎక్సైజ్ శాఖ వారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కల్తీ లిక్కర్ తాగి ఇప్పటికే ఎంతోమంది అమాయకులు చనిపోయారు తాళిబొట్లు తెగిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి.ఈ కల్తీ లిక్కర్ వ్యవహారాన్ని ఎంతమాత్రం సాధారణ విషయంగా చూడకూడదు.తూతూమంత్రంగా కమిటీలు వేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు.బాధితుల కుటుంబాలకు న్యాయం జరగాలంటే సీబీఐ విచారణ జరపాలి. శ్రీకాళహస్తిలో మహిళలు సైతం తమ తోబుట్టువులు,భర్తల ప్రాణాలు కాపాడేందుకు వైయస్సార్సీపీతో చేతులు కలపాలి. శ్రీకాళహస్తిలోని బెల్ట్ షాపులు,పర్మిట్ రూమ్‌లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్,తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్,ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,మున్నా రాయల్,యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్ ,గోర, ఉత్తరాజి శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, డాక్టర్ %షఱఅస్త్ర% ప్రెసిడెంట్ శంకర్,యువజన విభాగం టౌన్ ప్రెసిడెంట్ ముని కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, ఫజల్, నారాయణ, శివ కుమార్ యాదవ్ గఫూర్ ముద్దుమూడి రవి, సురేంద్ర యాదవ్,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,పులి రామచంద్ర, కంచి గురవయ్య,ముత్తు కుమార్ ,అస్లాం, సుమతమ్మ,సాగిర బి, షర్మిల ఠాగూర్,భారతమ్మ, చెంచయ్య నాయుడు, భాస్కర్ ముదిరాజ్, గంగాధరం, జనార్దన్ యాదవ్, మునిశేఖర్ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, మనోహర్, రంగయ్య, టైలర్ శ్రీను, విజయ భాస్కర్ రెడ్డి, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, కేశవ, సతీష్,సూర్యా,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ కా డంపింగ్ యార్డ్ అడ్డానా: కొండ్రోన్ పల్లి గిరిబాబు

### రామంతపూర్ చిన్న చెరువును సుందరీకరణ చేపట్టండి

### రాత్రులు గంజాయి అడ్డగా మారిన రామంతపూర్ చిన్న చెరువు

### పోలీస్ పికట్టింగ్ ఏర్పాటు చేయాలి





రామంతపూర్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల పరిరక్షణకై హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి చెరువులను కాపాడుతూ ఇటీవల అంబర్ పేట నియోజకవర్గం లోని కబ్జాకు గురైన బతుకమ్మ కుంటను సుందరీకరించి చెరువుల్లో బతుకమ్మ సంబరాలు చేసుకోవడం హర్షనీయం అని ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోండ్రోన్ పల్లి గిరిబాబు అన్నారు. రామంతపూర్ చిన్న చెరువు గతంలో చాలా వైభవంగా ఉండేది అని యాదవ సోదరులు ఆ చెరువులో వారి బర్లని తీసుకెళ్లడం వాటిని శుభ్రంగా కడుక్కునేవాళ్ళు, బతుకమ్మ పండగ వచ్చినప్పుడు యావత్ రామంతపూర్ ప్రజలు అక్కడికి వెళ్లి బతుకమ్మను వదిలేవారు కానీ గత కొన్ని రోజులుగా రామంతపూర్ చిన్న చెరువు గంజాయి మరియు మత్తు పదార్థాలు సేవించే యువతకు అడ్డంగా మారిందని, చెరువులో గుర్రపు డెక్క నిండుగా పేరుకపోవడం, గతంలో చిన్న చెరువు సుందరీకరణ పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మించారు.వాకింగ్ ట్రాక్ కాస్త డంపింగ్ ట్రాక్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క నీ త్వరగా తొలగించాలని అలాగే వాకింగ్ ట్రాక్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ రామంతపూర్ పెద్ద చెరువు చిన్న చెరువును సుందరకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మురికినీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు వెంటనే రామంతపూర్ చెరువులను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా గిరిబాబు తెలిపారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025

# డింపుల్ హాయతి రిటైర్మెంట్



డింపుల్ హాయతి రిటైర్మెంట్ ఇచ్చేసినట్లేనా? ఈ అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ ఎంతో విచిత్రమైనది. %-%గల్ఫ్%-% అనే ఓ చిన్న చిత్రంతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. అటుపై రెండేళ్లకు కోలీవుడ్ లో లాంచ్ అయింది. %దీఎ: డింపుల్ హాయతి సినిమాల కంటే వివాదాల్లో హైలైట్ అయిన పేరు ఇది. అప్పట్లో ట్రాఫిక్ డీసీపీతో వివాదం..తాజాగా ఇంట్లో పని వాళ్లను వేధిస్తుందనే వివాదంతో అమ్మడి పేరు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఇంకా పాత కేసు కోర్టులో ఉండగానే తాజాగా మరో కేసు పడడం తో సంచలనంగా మారింది. ఈ వివాదాల వెనుక తప్పు ఎవరిది? అన్నది కోర్టులు నిర్దారించిన తర్వాత చర్చించే అంశమనుకోండి. మరి డింపుల్ ప్రోపెషనల్ కెరీర్ సంగతేంటి? అంటే ఉవ్వెత్తున టాలీవుడ్ కి దూసుకొచ్చిన యువ కెరటం? అంతే వేగంగా పతనానికి పడినట్లు కనిపిస్తోంది.మెగాస్టార్ తో ఒకే ఏడాది ఇద్దరు సీనియర్లు! ఆ సినిమాతో లైమ్ లైట్ లోకి: ఈ అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ ఎంతో విచిత్రమైనది. %-%గల్ఫ్%-% అనే ఓ చిన్న చిత్రంతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. అటుపై రెండేళ్లకు కోలీవుడ్ లో లాంచ్ అయింది. అదే ఏడాది %-%గద్దల కొండ గణేష్%-% లో స్పెషల్ అప్పిరియన్స్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్ లో లైమ్ లైట్ లోకి వచ్చింది. ఓ పెద్ద సినిమాలో ఐటం సాంగ్ తో ఓ గుర్తింపు దక్కింది. చిన్న సినిమా హీరోయిన్ ఒక్కసారిగా స్టార్ హీరో సినిమాలో భాగమవ్వడంతో డింపుల్ హాయతి ఎవరు? అనే చర్చ జోరుగా సాగింది. %కూశ్రీంశీ =ఘుఎ% - ఫరా దీపిక: ఇద్దరిలోను ఎందుకింత తొట్రుపాటు? అగ్ర హీరోలతో చాన్స్.. రెండు డిజాస్టర్లే: అటుపై బాలీవుడ్ బ్లాక్ బస్టర్ %-%అత్రంగిరే%-% భాగమైంది. దీంతో జాతీయ మీడియాలోనూ అమ్మడి పేరు మారు మ్రోగింది. అనంతరం ఖిలాడీలో రవితేజకు జోడీగా హీరోయిన్ గానే ఛాన్స్ అందుకుంది.

# నాగ్ 'రక్షకుడు' ఇంపాక్ట్ అలాంటిది



నాగ్ 'రక్షకుడు' ఇంపాక్ట్ అలాంటిది మరి అప్పట్లో చిన్న పిల్లలుగా ఉన్న వాళ్లు, యూత్‌గా ఉన్న వాళ్లు మీద ఇప్పటికీ ఆ ప్రభావం ఉంది అంటే అతిశయోక్తి కాదు. %దీఎ: అక్కినేని నాగార్జున కెరీర్లో అతి పెద్ద డిజాస్టర్లలో ఒకటిగా నిలిచింది 'రక్షకుడు'. కానీ ఆ సినిమా విడుదలకు ముందు వచ్చిన హైప్ మాత్రం అంతా ఇంతా కాదు. అప్పటికి సౌత్ ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అత్యధిక బడ్జెట్లో తెరకెక్కడమే కాదు.. అత్యధిక బిజినెస్ చేసిన చిత్రంగానూ అది రికార్డు నెలకొల్పింది. నాగార్జున తమిళ హీరో కాకపోయినా.. అక్కడ ఈ చిత్రానికి బంపర్ క్రేజ్ వచ్చింది. ఇక తెలుగు సంగతైతే చెప్పాల్సిన పని లేదు. అందులో నాగ్ లుక్, మేనరిజమ్స్ పెద్ద సెన్సేషనే అయ్యాయి.- ట్రెడిషనల్ లుక్‌లో అనసూయా అందాల ఆభరణం అప్పట్లో చిన్న పిల్లలుగా ఉన్న వాళ్లు, యూత్‌గా ఉన్న వాళ్లు మీద ఇప్పటికీ ఆ ప్రభావం ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఇందుకు తాజా ఉదాహరణ తమిళ యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ 'బిగ్ బాస్' షోలో చెప్పిన సంగతులు. ప్రదీప్ స్కూల్ రోజుల్లో ఉండగా 'రక్షకుడు' రిలీజైందట. ఆ సినిమాలో నాగ్ ఫంక్ హేర్ స్టైల్ చూసి పిచ్చెక్కిపోయాడట ప్రదీప్. ఐతే స్కూలుకు వెళ్తూ అలా జుట్టు పెంచడం సాధ్యం కాదు కాబట్టి ఆ ఆశ తీర్చుకోలేకపోయాడట ప్రదీప్. మత్తుకళ్ళతో మాయ చేస్తున్న బాహుబలి బ్యూటీ.. ఐతే కాలేజీ రోజులకు వచ్చాక కొన్ని నెలల పాటు జుట్టు పెంచి సెలూన్‌కు వెళ్లి, 'రక్షకుడు'లో నాగ్ లాగే వెనుక జుట్టు వదిలే సైడ్‌లో మాత్రమే హేర్ కట్ చేయించాడట. ఐతే లెంగ్త్ హేర్‌తో హుషారుగా ఇంటికి వెళ్తే.. ప్రదీప్ తల్లి ఇంట్లోకే రానివ్వలేదట. రౌడీలా ఉన్నావంటూ జుట్టు కత్తిరించుకున్నాకే ఇంట్లోకి రావాలని కండిషన్ పెట్టిందట. ఐతే కాలేజీలో అందరికీ, ముఖ్యంగా ఓ అమ్మాయికి ఈ హేర్ స్టైల్ చూపించి తర్వాత కట్ చేయించుకుంటా అని తన తల్లిని ఒప్పించాడట ప్రదీప్. అలా కాలేజీలో స్టైల్ కొట్టాక వారం తర్వాత వేరే సెలూన్‌కు వెళ్లి జుట్టు కత్తిరించుకున్నాడట ప్రదీప్. ఐతే అప్పుడు తన తల్లి మాటకు అడ్డు చెప్పే పరిస్థితి లేదని.. కానీ ఇప్పుడు తన ఇష్టం కాబట్టి మళ్లీ 'రక్షకుడు'లో నాగ్‌లా జుట్టు పెంచుతున్నట్లు నాగ్ ముందు ప్రదీప్ వెల్లడించాడు. ప్రియుడితో రిలేషన్ కన్ఫర్మ్ చేసిన తారా సుతారి

# అనుష్క విడ్డూరం విన్నారా?



అనుష్క విడ్డూరం విన్నారా? %-%బాహుబలి%-% రెండు భాగాలు పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించాయో తెలిసిందే. ఆ విజయాల్ని టీమ్ అంతా ఎంత గొప్పగా ఎంజాయ్ చేసారో కూడా తెలిసిందే. బాహుబలి%-% రెండు భాగాలు పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించాయో తెలిసిందే. ఆ విజయాల్ని టీమ్ అంతా ఎంత గొప్పగా ఎంజాయ్ చేసారో కూడా తెలిసిందే. రాజమౌళి, ప్రభాస్, రానా, రమ్యకృష్ణ, చిత్ర నిర్మాతలు ఇలా టీమ్ అంతా ఆ విజయాన్ని ఎంతగానో ఆస్వాదించారు. టాలీవుడ్ నుంచి రిలీజ్ అయిన తొలి పాన్ ఇండియా సక్సెస్ అవ్వడంతో చిత్రబృందం ఆనందానికి అవదుల్లేవ్. దేశ విదేశాల్లోనూ ఆ సినిమాకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. బాక్సాఫీస్ వద్ద 2000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులు సృష్టించింది. రీ- రిలీజ్ తో ఎంజాయ్ చేస్తా: ఇంత గొప్ప సక్సెస్ ని టీమ్ అంతా ఎంతో గొప్పగా ఆస్వాదించారు. అయితే ఇదే సినిమా సక్సెస్ ని తాను ఎంత మాత్రం ఆస్వాదించలేదని షాక్ ఇచ్చింది అనుష్క శెట్టి. రెండు భాగాల్లోనూ అనుష్క నటించిన సంగతి తెలిసిందే. ఒక భాగంలో ప్రభాస్ కు భార్యగా, మరో భాగంలో ప్రభాస్ కు తల్లి పాత్రలో నటించింది ప్రేక్షకుల్ని అలరించింది. కానీ ఈ సినిమా విజయాన్ని మాత్రం తాను మనస్ఫూర్తిగా ఆస్వాదించలేకపోయానన్నారు. కానీ ఆసక్సెస్ ని మాత్రం 2025లో ఆస్వాదిస్తానంటోంది. మెగాస్టార్ తో ఒకే ఏడాది ఇద్దరు సీనియర్లు! చేతిలో కావాల్సినంత సమయం: అవును %-%బాహుబలి%-% రెండు భాగాలు ఒకే భాగంగా %-%ది ఎపిక్%-% పేరుతో అక్టోబర్ 31న రిలీజ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈసారి మాత్రం సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తానంది. మరి ఏ కారణంగా ఎంజాయ్ చేయలేకోయిందంటే? ఓ ప్రత్యేక కారణం చెప్పుకొచ్చింది. రిలీజ్ సమయంలో ప్రచార కార్యక్రమాలు..ఇతర పనులు ఎక్కువగా ఉండటంతో మనస్ఫూర్తిగా ఆస్వాదనపై దృష్టి పెట్టలేకపోయానంది. ఇప్పుడు చేతిలో కావాల్సినంత తీరిక సమయం ఉండటంతో ఈసారి అంతకు మించి ఎంజాయ్ చేస్తానంది.

# తమన్నా ముంబై పరిచయాల్ని తుటాల్లా దించుతోందిగా!



మిల్కీబ్యూటీ తమన్నా టాలీవుడ్ లో ఏ రేంజ్ లో సక్సెస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఫేం ఉన్నంత కాలం ఇండస్ట్రీని దున్నేసింది. పట్టిందల్లా బంగారమే అన్నట్లు అమ్మడి కెరీర్ సాగిపోయింది. ఒక్క బాలయ్య తప్ప చిరంజీవి తరం హీరోల నుంచి ఆ కింద తరం వరకూ అందరితోనూ పనిచేసింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమ లో తనకంటూ కొన్ని పేజీలున్నాయ ని రాసిపెట్టింది. అలాగని టాలీవుడ్ని పూర్తిగా విడిచిపెట్టలేదు. అప్పుడప్పుడు వచ్చిన అవకాశాల తో అభిమానుల్ని మెప్పించే ప్రయత్నం చేస్తుంది.


అయితే అమ్మడి ముందున్న అతిపెద్ద టార్గెట్ ఇప్పుడు బాలీవుడ్ లో సక్సెస్ అవ్వడం. ఇంతకాలం టాలీవుడ్ లో బిజీ గా ఉండటంతో హిందీ సినిమాల పై ఏకాగ్రతగా పనిచేయలేకపోయింది. ఈ నేపథ్యంలో సెకెండ్ ఇన్నింగ్స్ ని బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోయేలా ప్లాన్ చేసుకుంటుంది. సొంత భాషలో సత్తా చాటకపోతే ఎలా అనే పెద్ద ప్లానింగ్ తోనే ముందుకు కదులుతుంది. ఇటీవలే విజయ్ వర్మతో ప్రేమాయణం కన్ఫమ్ చేసిన సంగతి తెలిసిందే. ఓ వెబ్ సిరీస్‌లో అమ్మడు ఏకంగా ప్రియుడితో ఏ రేంజ్ లో చెలరేగిందో తెలిసిందే. బాలీవుడ్ కి కనెక్ట్ అవ్వడానికి ఆ ఛాన్స్ ని సద్వినియోగం చేసుకుంది. అక్కడ పోటీ ని తట్టుకుని నిలబడాలంటే ఇలాంటి సన్నివేశాలు పడితే తప్పు! పనవ్వదని భావించిన అమ్మడు ఇంటిమేట్ సన్నివేశాల్లో కాక పుట్టించింది. ప్రేమించిన చెలికాడి తోనే ఘాటైన సన్నివేశాల్లో నటించడం తో పెద్దగా నెగిటివిటీ కూడా రాలేదు.

అలా తొలిసారి పెదవి తాంబులం సహా బెడ్ రూమ్ అనుభవాన్ని పంచుకుంది. తాజాగా మరో బాలీవుడ్ సినిమా కి సైన్ చేసింది. నిఖిల్ అద్వాణి తెరకెక్కిస్తోన్న ఓ సినిమా లో అమ్మడు ఓ కీలక పాత్రకి ఎంపికైంది. ఇందులో జాన్ అబ్రహం హీరో. అయితే ఈ సినిమా తమన్నా కి రావడం వెనుక నిఖిల్ కారుకుడని తెలుస్తోంది. ఎప్పటి నుంచో తమన్నాకి నిఖిల్ అద్వాణి తెలుసుట.

ఇద్దరు చాలా కాలంగా స్నేహితులుగానూ మెలుగుతున్నారుట. నిఖిల్ తో పాటు స్టోరీ డిస్కషన్స్ లోనూ చాలాసార్లు పాల్గొందిట. ఈసారి ఆ స్నేహం అక్కడితో పరిమితం చేయకుండా తనకే ఓ పాత్ర రాసేలా తమన్నా ప్రేరేపించినట్లు తెలుస్తోంది. ఇంకా మిల్కీబ్యూటీ అక్కడుండి చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి. తన పాత పరిచయాలు అన్నింటిని తూటాల్లా దించి అవకాశాలు అందుకోవడమే టార్గెట్ గా ప్లాన్ చేసుకున్నట్లు వినిపిస్తోంది.

# పొట్టి డ్రెస్‌లో మతి పోగొడుతున్న కేథరిన్..!

టాలీవుడ్ హాట్ బ్యూటీల్లో కేథరిన్ థెస్రా ఒకరు. ఆమె అందానికి ఎవరైనా ఇట్లే ఫిదా అయిపోవాల్సిందే. చూడగానే ఆకట్టుకునే పర్సనాలిటీ ఆమెది. అయితే ఎంత అందం ఉన్నా ఆకట్టుకునే లా నటించగల సత్తా ఉన్నా కేథరిన్ స్టార్ హీరోయిన్ హోదా మాత్రం అందుకోలేకపోయింది.ఆమెకు స్టార్ హీరోలతో నటించే అవకాశమే రాలేదా అంటే వచ్చింది. అల్లు అర్జున్ తోనే రెండు సార్లు నటించింది. రానా లాంటి హీరోతో కూడా స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ దాదాపు ఆమె స్టార్ హీరోలతో చేసిన రోల్స్ అన్నీ సెకండ్ హీరోయిన్ కేటగిరిలోకి వెళ్లిపోయాయి. దీంతో ఆమెలో ఎంత టాలెంట్ ఉన్నా స్టార్ రేంజ కి వెళ్లలేకపోయింది. కానీ పలు భాషల్లో నటించి మాత్రం ఆకట్టుకుంది.



అయితే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటుంది. తన ఫోటోలతో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసి అందాల విస్ఫోటనం సృష్టించింది. పొట్టి డ్రెస్ లో అందాలన్నీ ఆరబోసేసింది. ఇప్పుడు ఆమె ఫోటోలకు కుర్రాళ్లు దాసోహమైపోతున్నారు.బ్లూకలర్ షాట్ అదే కలర్ టాప్ ధరించింది. తన నడుము అందాల దగ్గర నుంచి టాప్ టూ బాటమ్ చూపించేసింది. డిఫరెంట్ ఫోజులు పెట్టి మెస్మరైజ్ చేసేస్తోంది. ముఖ్యంగా క్లీవేజ్ షోతో పిచ్చెక్కించేసింది. ఈ ఫోటోలకు నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు బ్యూటిఫుల్ హాట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కేథరిన్ చాలా కాలం తర్వాత తెలుగులో ఓ సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యింది. ఓదెల రైల్వే స్టేషన్ చిత్ర దర్శకుడు అశోక్ తేజ తో కలిసి కేథరిన్ ఓ యాక్షన్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. ఈ మూవీలో కేథరిన్ సరసన జా 'జార్జి రెడ్డి ' 'వంగవీటి' చిత్రాలతో గుర్తింపు పొందిన సందీప్ మాధవ్ ఇందులో హీరోగా నటించనున్నారు. దావులూరి జగదీశ్ పల్లి కేశవరావు ఈ చిత్రానికి నిర్మాతలు గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మరి ఈ మూవీతో అయినా కేథరిన్ లక్ మారుతుందో లేదో చూడాలి.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025


# గుండె లయ తప్పితే..?

బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది.

గుండెజబ్బులు అనగానే వెంటనే గుండెపోటు గుర్తుకొస్తుంది. కానీ గుండెపోటు సమస్య మాదిరిగానే గుండెజబ్బు కూడా ఉంటుంది. హృదయ స్పందనలో తేడాల వల్ల ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అనే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు ఎస్టేర్ ప్రైమ్ ఆస్పత్రి ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు. బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘు సూచించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వ్యాధికి గల కారణాలు, నివారణోపాయాలను వివరించారు.

**ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటే?**

గుండె సాధారణంగా నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ హృదయ స్పందన ఒక క్రమపద్ధతిలో ఉండాలి. రెండు హార్ట్ బీట్ల మధ్య గ్యాప్ ఎక్కువైనా, తక్కువైనా హృదయ స్పందనలో తేడా వస్తుంది. దాంతో గుండె మరింత వేగంగా కూడా కొట్టుకోవచ్చు. ఇలా హృదయ స్పందనల్లో ఏర్పడే అపసవ్యతలనే ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటారు. దీనివల్ల శరీరంలోని అవయవాలకు రక్తం సక్రమంగా సరఫరా కాదు. దాంతో రక్తం అంతా గుండె గదుల్లోనే పేరుకుపోతుంది. ఇలా నిల్వ కాబడిన రక్తాన్ని క్రమంగా గడ్డలుగా ఏర్పరుస్తుంది. ఈ రక్తం గడ్డలు గుండెకు మాత్రమే పరిమితం కాకుండా శరీరం అంతటా ప్రయాణిస్తాయి. ఇవి మెదడుకు సులువుగా వెళ్తాయి. అలా మెదడు రక్తనాళాల్లో ఈ గడ్డలు చేరినప్పుడు మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం కలిగి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. పక్షవాతం రావడానికి 40 నుంచి 50 శాతం ఏట్రియల్ ఫిబ్రిలేషనే కారణం.



**ఎలా కనుక్కోవడం?**

ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వల్ల హృదయ స్పందనల్లో వచ్చే హెచ్చుతగ్గులు స్థిరంగా ఉండవు. ఒక్కసారిగా తేడాలు వచ్చి, మళ్లీ మామూలవ్వొచ్చు. అందువల్ల ఈ సమస్యను ఈసీజీ ద్వారా తెలుసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టం అవుతుంది. వైద్య సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత హృదయ స్పందనల రేటును రికార్డు చేయడానికి అనేక రకాల డివైస్‌లు వచ్చాయి. యాపిల్ వాచ్‌లు, ప్రత్యేకమైన సాంకేతికత ద్వారా రూపొందించిన దుస్తుల ద్వారా కూడా వీటిని రికార్డు చేయవచ్చు. ఇంప్లాంటబుల్ లూప్ రికార్డర్ ద్వారా ఒక మైక్రోచిప్‌ని చర్మంలో అమర్చి, ఆర్టియల్ ఫైబ్రిలేషన్‌ను కనుక్కోవచ్చు. అయితే బీపీ, షుగర్ లాంటి వ్యాధులున్నవాళ్లు, అప్పటికే గుండెపోటు రావడం, గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉన్నవాళ్లు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ ఉన్నవాళ్లు, ఒకసారి స్ట్రోక్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షల ద్వారా ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. ఈ సమస్య ఉన్నవాళ్లలో గుండెదడ, ఆయాసం ఉంటాయి. ఎప్పుడూ నీరసంగా ఉంటుంటారు. కానీ పెద్దవాళ్లయితే వయసు వల్ల వచ్చిన నీరసం అని సరిపెట్టుకుంటుంటారు. కానీ అశ్రద్ధ చేయకూడదు. షుగర్ ఉండి, ఇలాంటి లక్షణాలుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**ఎందుకిలా?**

సాధారణంగా వయసు పెరిగినాకొద్దీ శరీరంలోని అవయవాల్లో తేడాలు వస్తాయి. వాటి పనితీరు మందగిస్తుంది. అలా గుండె కొట్టుకోవడంలో కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనికి తోడు ఆధునిక జీవనశైలి వల్ల ముంచుకొచ్చిన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధులు ఉన్నవాళ్లలో కూడా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ వల్ల కూడా గుండె కొట్టుకోవడంలో తేడాలు వస్తాయి.

**పరిష్కారం ఎలా.?**

మందుల ద్వారా గుండె గదుల్లో రక్తం గడ్డ కట్టకుండా చేయవచ్చు. నోటి ద్వారా తీసుకునే యాంటి కోయాగ్యులెంట్ మందులు 65 నుంచి 70 శాతం స్ట్రోక్ రిస్క్ రాకుండా నివారిస్తాయి. అయితే వీటి వల్ల రక్తస్రావం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు కొత్త మందులు వచ్చాయి. నావల్ యాంటి కోయాగ్యులెంట్స్ అనే ఈ మందులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. రక్తస్రావం అయ్యే అవకాశం చాలా తక్కువ. ఈ సమస్య ఉన్నప్పటికీ మంచి చికిత్సలున్నాయి. కాబట్టి అవగాహన పెంచుకుని, సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ రఘు సూచించారు.

# జాతిపురోగతి, శ్రేయస్సులో గురువుల పాత్రకు ఎంతో ప్రాధాన్యత




## కర్ణకుమార్, రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి




బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) సమాజ, జాతి పురోగతి, శ్రేయస్సులో గురువుల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనదని రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి కర్ణకుమార్ ఉద్ఘాటించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ హోమ్స్ ఫేస్ 2 రోడ్ నెంబర్ 9 లో గత ఆదివారం నాడు వసుదైక కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయులు, వైద్య విద్యార్థుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న ఆయన మాట్లాడుతు తల్లిదండ్రుల తర్వాత గురువులకు అత్యున్నత స్థానం ఉందని, ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే భాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారి వృత్తి మహోన్నతమైనదని, వసుదైక కుటుంబం ఆధ్వర్యంలో ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిచడం అభినందనీయమని అన్నారు. ప్రముఖ లాయర్లు రమాశంకర్, హారిక మాట్లాడుతు వసుదైక కుటుంబం నుండి మరిన్ని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతు ఈ కార్యక్రమంలో పాల్గోనడం ఆనందంగా ఉందని, వసుదైక కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులతో పాటు యంబిబిఎస్ లో సీటు సాధించిన విధ్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నాలచే నిర్వహించబడిన కూచిపూడి నృత్యప్రదర్శన, కర్ణాటక సంగీత కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమ నిర్వాహణలో తమ సహాయ సహకారాలందించిన చంద్రయ్య, నాగిరెడ్డి, సుధీర్ లతో పాటు వసుదైక కుంటుంబ సభ్యులు, కాలనీవాసులకు శ్రీ రామ్ శర్మ ధాన్యవాధాలు తెలియచేశారు. అనంతరం ఆహుతులకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేసారు.

చలికాలం వచ్చిందంటే చాలు.. పెద్దలకే కాదు.. పిల్లలకూ శ్వాస కోశ సమస్యలు ఎదురవుతుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలు పెద్దల కన్నా పిల్లల్నే ఎక్కువగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం చాలా అవసరం. కింద సూచించిన పలు సలహాలను పాటిస్తే చలికాలంలో పిల్లల్ని ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యల బారి నుంచి కాపాడవచ్చు. మరి ఆ సలహాలు, సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! చలికాలంలో పిల్లలు పొద్దున్నే నిద్ర లేవడానికి బద్ధకిస్తుంటారు. ఈ సమస్య లేకుండా చేయాలంటే.. పిల్లల్ని రాత్రిపూట త్వరగా పడుకోబెట్టాలి. అలాగే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలను రాత్రి పూట ఇవ్వాలి. దీంతోపాటు పాలను కూడా తాగించాలి. దీంతో చక్కగా నిద్ర పడుతుంది. ఉదయాన్నే ఉత్సాహంగా నిద్ర లేస్తారు. చలికాలంలో రాత్రి లేదా పగలు ఎప్పుడైనా సరే పిల్లలు బయటకు వెళ్తుంటే ఉన్ని దుస్తులు వేయాలి. ఈ కాలంలో ఐస్‌క్రీములు, కూల్ డ్రింక్‌లు వంటివి కొనివ్వడం మానేయాలి. పిల్లల తలను కప్పి ఉంచేలా స్వెటర్, మంకీ క్యాప్‌లను ధరింపజేయాలి. చలికి పాదాలు పగలకుండా ఉండేందుకు సాక్సులు, షూ ధరింపజేయాలి. చేతులకు గ్లోవ్స్ వేయాలి.



# తమలపాకుతో చాలా లాభాలు

**తమలపాకు ఆరోగ్యానికి మంచిది. ఇందులో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సాయపడుతుంది. తమలపాకు తింటే మరెన్నో ఉపయోగాలు..**



ప్రతి రోజు 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడినీళ్లతో తీసుకుంటే బోద వ్యాధితో బాధపడుతున్న వారికి చక్కని ఫలితం కనిపిస్తుంది. తమలపాకు రసాన్ని రెండు కళ్లలోనూ చుక్కలుగా వేస్తే రేచీకటి సమస్య క్రమంగా తగ్గుతుంది. తమలపాకు రసాన్ని టీ స్పూన్ మోతాదులో తీసుకుంటే గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారికి సాధారణంగా ఎదురయ్యే సమస్య వెన్నునొప్పి. వేడిగా ఉండే తమలపాకు రసాన్ని కొబ్బరినూనెతో కలిపి బాగా మిక్స్ చేసి, వెన్నుకు మర్దన చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలుగుతుంది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడేవారు ఆవనూనెను గోరువెచ్చగా చేయాలి. దీనిలో తమలపాకును నానబెట్టి ఈ మిశ్రమాన్ని ఛాతి మీద రాస్తే ఉపశమనం దొరుకుతుంది.రోజూ ఒక తమలపాకును తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దెబ్బలు తగిలినప్పుడు వాపు, రక్తం గడ్డ కట్టడం లాంటివి జరిగినప్పుడు తమలపాకును వేడి చేసి వాపు లేదా రక్తం గడ్డ కట్టిన ప్రాంతంలో కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.భోజనం తర్వాత తమలపాకు తింటే నోరు శుభ్రమవుతుంది. ఇది జీర్ణక్రియకు బాగా తోడ్పడుతుంది. కానీ ఈ ఆకును అధికంగా తీసుకుంటే అనర్థాలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఇతర ఏ రూపంలో అయినా రోజుకు ఒక ఆకును మించి తీసుకోవద్దని చెబుతున్నారు.చుండ్రు సమస్యతో బాధపడుతున్నవారు తమలపాకులను ముద్దగా చేసి తలకు పట్టించాలి. గంటసేపు ఆగి తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. ఇలా చుండ్రు సమస్య తగ్గేవరకు వారానికి రెండుసార్లు చొప్పున చేయవచ్చు.



# అన్ని ఫ్లూ జ్వరాలకీ ఒకే వ్యాక్సిన్!



జలుబు, దగ్గులతో అతలాకుతలం చేసేది ఫ్లూ. ఇప్పటికే కొన్ని రకాల ఫ్లూ వైరస్‌లకి వ్యాక్సిన్లు ఉన్నాయి. కాని కొన్ని రకాల వైరస్‌ల వల్ల కలిగే ఫ్లూని ఏమీ చేయలేకపోతున్నాం. అయితే ఇప్పుడు అన్ని రకాల ఫ్లూ వైరస్‌లనూ నియంత్రించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించడానికి కసరత్తు జరుగుతోంది. జలుబుకు మందులు వాడితే వారంరోజుల్లో వాడకపోతే ఏడు రోజుల్లో తగ్గుతుందని ఓ మాట ఉండనే ఉంది.

అంటే జలుబును నియంత్రించే సరైన చికిత్స లేదని అర్థం. జలుబు కొన్ని వేల రకాల వైరస్‌లలో ఏదో ఒకదానివల్ల కలుగుతుంది. ఇవన్నీ ఫ్లూ వైరస్‌లే. అందుకే ఇన్ని రకాల వైరస్‌లకు వ్యాక్సిన్లు తయారుచేయడం కష్టమైంది. కాని ఇప్పుడు అన్నిటికీ కలిపి ఒకే వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే పనిలో ఉన్నారు పరిశోధకులు. ఫ్లూ వైరస్‌ల ఉపరితలం మీద హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. హోస్ట్ కణాలపై దాడి చేయడానికి ఇదే మార్గదర్శనం చేస్తుంది.

ఈ ప్రొటీన్ వల్లనే వైరస్ మనల్ని ఇన్‌ఫెక్ట్ చేస్తుంది. ఈ హీమాగ్లుటినిన్‌లో తల (హెడ్), తోక (స్టాక్) అనే రెండు భాగాలుంటాయి. వీటిలో తల భాగం అన్ని వైరస్‌లలో ఒకేలా ఉండదు. కాని స్టాక్ మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. అందువల్ల హీమాగ్లుటినిన్ స్టాక్‌ను టార్గెట్ చేస్తూ వ్యాక్సిన్‌ను తయారుచేయవచ్చని భావిస్తున్నారు సైంటిస్టులు. ఇందుకోసం కైమెరిక్ హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ రకంపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు.

ఈ పరిశోధనలు విజయవంతం అయితే యూనివర్సల్ ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ రాక ఎంతో దూరంలో ఉండదంటున్నారు ప్రొఫెసర్ ఫ్లోరియన్ క్రామర్.



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
మంగళవారం 14 అక్టోబర్2025

## ఓట్ల చోరీపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

### -వెంటనే పూర్తిస్థాయి విచారణ జరగాలన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓట్ల చోరీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేసిన కేటీఆర్, ఎన్నికల సంఘానికి మూడు విజ్ఞప్తులు అందజేశారు. ఓట్ల చోరీపై వెంటనే పూర్తిస్థాయి విచారణ జరగాలని, క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు విచారణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అక్కడ ఓట్ల చోరీ అని గగ్గోలు పెడుతున్నారని, తెలంగాణలో మాత్రం వారే దొంగ ఓట్లతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, విచారణ కోరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 20 వేల వరకు దొంగ ఓట్ల కోసం ప్రణాళికలు రచించిందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక ఇంట్లో 250 ఓట్లు, మరో ఇంట్లో 180, ఇంకొక ఇంట్లో 80, మరొక ఇంట్లో 90 ఓట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ఒక ఇంట్లో 24 ఓట్లు ఉన్నాయని తనిఖీకి వెళ్లినప్పుడు, వారంతా ఎవరో తనకు తెలియదని ఇంటి యజమాని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అక్కడకు వెళ్లి చూస్తే అవన్నీ దొంగ ఓట్లు అని తేలిందని ఆయన అన్నారు.

## పార్కు స్థలం కబ్జా అంటూ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం: ప్రతాప్ సింగ్

### -కాలనీ వాసుల్లో చిచ్చు పెడుతున్న రాజకీయ నాయకులు

### -గత మూడు దశాబ్దాలుగా ఓం విహార్ కాలనీ అభివృద్ధికి పాటుపడ్డా



మేడిపల్లి (ప్రశ్న న్యూస్) మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెం: 102 లోని ఓం విహార్ కాలనీ లేఔట్ లో పేర్కొన్న సుమారు 730 గజాల పార్క్ స్థలం కేటాయించడం జరిగిందని, ఇందులో గత కొన్ని సంవత్సరాలుగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఓం విహార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ 1109/2002 ఏర్పాటు చేసుకొని కాలనీ సంక్షేమ, కాలనీ అభివృద్ధి మౌలిక వసతులను కమిటీ ద్వారా ఎన్నో సాధించుకున్నామని అధ్యక్షుడు గుగులోత్ ప్రతాప్ సింగ్ తెలిపారు. 2019లో తాను అధ్యక్షుడు అయిన తర్వాత ఎన్నో ఆధ్యాత్మిక సాంఘిక కార్యక్రమాలు నిర్వహించామని పార్కు స్థలాన్ని సంరక్షిస్తూ దాని అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. నేడు కొంతమంది రాజకీయ స్వలాభానికై కాలనీవాసుల మధ్య చిచ్చు పెడుతూ 122 / 2020 ఓం విహార కాలనీ నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని, కొంతమంది కాలనీవాసుల మధ్య విభేదాలు సృష్టిస్తూ ఏకపక్ష నిర్ణయంతో కాలనీలోని పార్క్ స్థలాన్ని వారి కబంధ హస్తాల్లోకి తీసుకొని, కమిటీని విచారించకుండా చేసే పనులను ప్రశ్నించిన తనపై దాడికి చేయబడమే కాకుండా, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తాను ఒక గిరిజన బిడ్డనని అధ్యక్ష పదవిలో ఉండడం జీర్ణించుకోలేక కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో పార్క్ స్థలాన్ని కబ్జా చేస్తున్నానంటూ తనపై బురదజల్లే ప్రయత్నం చేయడమే కాకుండా తన పై దాడికి పాల్పడడం మరియు వ్యక్తిగత ఉద్యోగ విషయాల్లో జోక్యం చేసుకొని తన పరువుకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నవారిపై ప్రతాప్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఓం విహార్ కాలనీలోని సంరక్షణ లక్ష్యం...**

ఓం విహార కాలనీ అభివృద్ధి, పార్కుల సంరక్షణ తన లక్ష్యమని తనపై ఎంతమంది ఎన్ని ఆరోపణ చేసిన కాలనీవాసుల మధ్య ఉంటూ కాలనీ అభివృద్ధి, పార్కుల సంరక్షణ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వారంతా ఒక కుటుంబంగా సోదర భావంతో ఉండాలని, కాలనీ వ్యవహారాల్లో రాజకీయం చేయొద్దని అన్నారు. ఇందులో సుబ్రహ్మణ్యేశ్వర రావు, రామకృష్ణ, నవీన్ కుమార్,యాదగిరి, రమేష్ సుధీర్ పాల్గొన్నారు.

## హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలి

### వేములవాడ రాజన్న దర్శనంపై ఆంక్షలు తగవు - బీజేపీ



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల పేరుతో భక్తుల దర్శనాన్ని నిలిపివేయడం తగదని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశాల మేరకు సోమవారం బీజేపీ నాయకులు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు.

ఈ సందర్భంగా భాజపా వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ "దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ ఆలయం కోట్లాది భక్తుల ఆధ్యాత్మిక కేంద్రం. అభివృద్ధి పేరుతో దర్శనాన్ని నిషేధించడం భక్తుల విశ్వాసాలను దెబ్బతీయడమే" అన్నారు.దేశంలోని కాశీ, కేదార్‌నాథ్, యాదాద్రి, అయోధ్య వంటి ఆలయాల్లో అభివృద్ధి పనులు జరిగినప్పటికీ భక్తుల దర్శనానికి ఎక్కడా ఆటంకం కలిగించలేదని గుర్తు చేశారు.భక్తుల సౌలభ్యం కోసం బాలాలయం ఏర్పాటు చేసి దర్శనం కొనసాగించాలని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.లేకపోతే భక్తుల మనోభావాల రక్షణ కోసం బీజేపీ ఉద్యమించక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేనికింది ఆశోక్,బిల్ల కృష్ణ,రేగుల శ్రీకాంత్,గుడిసె మనోజ్, మామిండ్ల లక్ష్మీరాజం, తడుక రాజు,తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రియల్ దందాలు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న శాఖలు రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్.అవనీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి రోజూ ఏదో చోటు తిమింగలాలను పట్టుకుంటున్నారు.అమాయకప్రజలను పీడించి దాచిన నోట్ల కట్టలు,పసిడి,వజ్రాలు, స్థిరాస్తులు వందల కోట్ల రూపాయలు బహిరంగ మార్కెట్లో ఉంటాయని గతంలో అనీశ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే!ఈ నేపథ్యంలో జంటనగరాల్లో సబ్-రిజిస్ట్రార్ ప్రధాన విధులు స్థానిక స్థాయిలో ఆస్తి లావాదేవీలు,వివాహాలు,ఇతర చట్టపరమైన పత్రాలను నమోదు చేయడం, వాటి ప్రామాణికత, చట్టబద్ధతను నిర్ధారించడం. సబ్-రిజిస్ట్రార్ నిర్వహించే ప్రధాన విధులు.ఆస్తి సంబంధిత విధులు

ఆస్తి రిజిస్ట్రేషన్: అమ్మకపు దస్తావేజులు (సేల్ డీడ్), బహుమతి దస్తావేజులు (గిఫ్ట్ డీడ్),తనఖా దస్తావేజులు (మోర్టగేజ్ డీడ్) వంటి ఆస్తి బదిలీ పత్రాలను నమోదు చేయడం ప్రధాన విధి.

**పత్రాల ధృవీకరణ..**

రిజిస్ట్రేషన్‌కు సమర్పించిన పత్రాల ప్రామాణికతను, చట్టబద్ధతను నిర్ధారించుకోవడం.నకిలీ పత్రాలు లేదా తప్పుడు సమాచారాన్ని నివారించడం.

**యాజమాన్యం ధృవీకరణ..**

ఆస్తి యాజమాన్యాన్ని ధృవీకరించడం,ఆస్తిపై ఏవైనా వివాదాలు లేదా ఆర్థిక బాధ్యతలు (ఎన్‌కంబరెన్సెస్) ఉన్నాయేమో తనిఖీ చేయడం.

**స్టాంప్ డ్యూటీ వసూలు..**

ఆస్తి కొనుగోలుదారుల నుండి సరైన స్టాంప్డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజులను లెక్కించి,వసూలు చేయడం.

**లావాదేవీల రికార్డు..**

తన పరిధిలోని అన్ని ఆస్తి లావాదేవీల,సమగ్ర రికార్డులను నిర్వహించడం. ఇది ఆస్తి యాజమాన్య రికార్డులను నవీకరించడం, రిజిస్టర్ అయిన పత్రాల కాపీలను భద్రపరచడం మొదలైనవి కలిగి ఉంటుంది.

**ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు జారీ చేయడం..**

ఆస్తిపై ఎలాంటి చట్టపరమైన లేదా ఆర్థిక బాధ్యతలు లేవని నిర్ధారిస్తూ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు జారీ చేయడం. ఇతర చట్టపరమైన విధులు.

**వివాహాల రిజిస్ట్రేషన్..**

ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం వివాహాలను నమోదు చేయడం నిర్వహించడం.

**వీలునామాల రిజిస్ట్రేషన్..**

వీలునామా (విల్) భాగస్వామ్య పత్రాలను (పార్ట్‌నర్‌షిప్ డీడ్) కూడా నమోదు చేయడం.సర్టిఫైడ్ కాపీలు జారీ చేయడంరిజిస్టర్ అయిన పత్రాల సర్టిఫైడ్ కాపీలను ప్రజలకు అందించడం.పరిపాలనా విధులు.

**కార్యాలయ నిర్వహణ..**

సబ్-రిజిస్ట్రార్ తన కార్యాలయంలోని రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తాడు,ఇందులో పత్రాల ట్రాన్స్క్రిప్షన్,సర్టిఫైడ్ కాపీల తయారీ,రిటర్నులు ఉంటాయి.శాశ్వత రికార్డుల సంరక్షణ అన్ని రిజిస్టర్ అయిన




పత్రాలకు సంబంధించిన రికార్డులను భవిష్యత్ అవసరాల కోసం సురక్షితంగా భద్రపరచడం.సిబ్బందికి సహాయం కార్యాలయ సిబ్బందికి వారి విధుల్లో సహాయపడటం అన్ని రకాల పనుల్లో చురుగ్గా పాల్గొనడం. ఇది ఒక సబ్ రిజిస్టర్ నిర్వహించవలసిన ముఖ్యమైన విధులు విధానాలు కానీ కొంతమంది సబ్ రిజిస్ట్రార్లు డబ్బుకు ఆశపడి అడ్డదారులు తొక్కుతూ ప్రజలను తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పెడుతూ ఏసీబీ వలలో పడుతూ తమ జీవితంలో ప్రశాంతిని నింపుకుంటున్నారు. ఇక్కడ మరో విషయం కూడా చెప్పాల్సి ఉంటుంది.అదేటంటే కొంతమంది చేత కొంతమంది సబ్ రిజిస్ట్రార్ల చేత రాజకీయ నాయకుల ఒత్తిడి బలంగా ఉండడంతో విధిలేని పరిస్థితిలో వీరు చేయాల్సి వస్తుంది కానీ సదరు రాజకీయ నాయకుడు లబ్ధి పొందిన వాడు ఇక్కడ రక్షించబడుతున్నాడు కానీ ప్రాథమికంగా సబ్ రిజిస్టర్ మాత్రం భలే అవుతున్నాడు అనేది నిజం.

**ఎందుకు కొన్ని ఉదాహరణలుగా చూద్దాం..**

తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుమతులు లేని ప్లాట్లకు అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నెలలో 12 నుంచి 18 వరకు ఏడు రోజుల్లోనే 220 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. అంతకుముందు ఏప్రిల్ 22 నుంచి మే 9 వరకు వందకు పైగా జరిగినట్లు తెలిసింది.అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుమతులు లేని ప్లాట్లకు అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఇదంతా ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ (జూనియర్ అసిస్టెంట్) తతంగమే

ఫసియుద్దీన్ సస్పెండ్,

**తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో**

అనుమతులు లేని ప్లాట్లకు ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.తాండూరు పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సాయికుమార్ ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే,ఏప్రిల్ 22 నుంచి మే 18 వరకు సాయికుమార్ (వివాహం కోసం) సెలవులో ఉన్నారు.కాగా,ఏప్రిల్ 22 నుంచి మే 9 వరకు వికారాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న పవన్ తాండూరు ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతల్లో కొనసాగారు.ఈయన తన సోదరుడి వివాహమంటూ నెల రోజులపాటు సెలవు పెట్టారు. దీంతో,చంపాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే ఫసియుద్దీన్ మే 12 నుంచి 18 వరకు తాండూరు ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహించారు.ఈ సమయంలో ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు నిబంధనలకు విరుద్ధంగా డీటీసీపీ లేని లేఅవుట్లలోని 220 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారు.ఏ రోజు రిజిస్ట్రేషన్ జరిగితే అదే రోజు డాక్యుమెంట్లను స్కానింగ్ పూర్తి చేయాలి.అయితే,పెద్ద ఎత్తున డాక్యుమెంట్ల స్కానింగ్ పెండింగ్‌లో ఉండడం. సెలవుల్లో ఉన్న ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సాయికుమార్ విధుల్లో చేరడంతో నిబంధనలకు విరుద్ధంగా చేసిన ప్లాట్ల విషయం బయటపడింది.ఫసియుద్దీన్ అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్లు జరిగేందుకు సహకరించినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు అతడిపై సస్పెన్షన్ వేటు వేశారు.

ఈ వ్యవహారంలో కొందరు డాక్యుమెంట్ రైటర్లు కీలక పాత్ర పోషించినట్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది.నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేయడంలో ఇంకా ఎవరెవరూ ఉన్నారో తెలుసుకునేందుకు పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించినట్లు సమాచారం. తాండూరులో అనుమతి లేని లే అవుట్లు,అక్రమ నిర్మాణాలున్నా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

**వనస్థలిపురం ఏసీబీ రైడ్స్... రూ. 70వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన సబ్ రిజిస్ట్రార్.**

సామాన్యుడు ఏ పని కోసం వచ్చినా.రక్తం పిండుకునితాగే లంచగొండులు ఉన్నంత కాలం ఈ వ్యవస్థలో మార్పు ఎప్పటికీ రాదు.ఎప్పటికప్పుడు ఏసీబీ అధికారులు నిఘా పెట్టి దాడులు చేస్తున్నా.సర్కార్ కార్యాలయాల్లో పెద్ద కొలువుల్లో ఉన్న అధికారుల తీరులోమాత్రంమార్పురావడం లేదు.ఇటీవల కాలంలో పలువురు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను అదుపులోకి తీసుకున్న అనీశ.

**రికార్డు బద్దలు కొట్టిన రిజిస్ట్రేషన్ కార్యాలయం..**

ఒకే రోజు 350 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ సంగారెడ్డి జిల్లా నుంచి ఇటీవల బదిలీ అయిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు.ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు.ఒకే రోజు అంత పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు కావడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయడంతో ఆ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం బయటపడింది. సబ్ రిజిస్ట్రార్ల లీలలు ఇవి కొన్ని మచ్చుకు మాత్రమే.ఈ దాడులతోనైనా ఇటువంటి అవినీతిపరులైన సబ్ రిజిస్ట్రార్లు కొంతమంది మారుతారని ఆశించడం వట్టి ప్రయాస మాత్రమే కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇప్పుడు కూడా అంతులేని అవినీతి రాజ్యమేలుతోంది అలాంటి ఒక సబ్ రిజిస్టర్ కార్యాలయం అటువంటి ఒక సబ్ రిజిస్టర్ కార్యాలయం గురించి రేపటి సంచికలో చెప్పారు.అవినీతి అధికారిల గుండెల్లో డబ్బు చప్పుడు వేసి మరీ చెప్తాను ఎవ్వరికీ భయపడే ప్రసక్తి లేదు రాబోయే సంచికలలో నిజాలను ముందు ఉంచుతాము.

# నోరూరించే పండ్ల మాటున తీయని విషం

**- కాయల పక్వానికి నిషేధిత కార్బయిడ్, ఇథిలిన్ విరివిగా వినియోగం**

**- పండ్ల వ్యాపారంలో ఆగని దందా**

**- ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు**

**- రోగాలను కొని తెచ్చుకుంటున్న ప్రజలు**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- నామమాత్రపు తనిఖీలతోనే సరి**

హైదరాబాద్(ప్రశ్న న్యూస్)మారుచున్న ప్రస్తుత కాలంలో ప్రజలు భోజనంతో సమానంగా పండ్లను తినడంపై శ్రద్ధ చూపుతున్నారు.అయితే ఇంత ఇష్టంగా తినే పలు రకాల పండ్లు మాత్రం విషంతో సమానంగా మారుతున్నాయి. కృత్రిమ పద్ధతిలో రసాయనాలతో కాయలను మాగపెట్టడంతో వాటిని తింటున్న ప్రజలు అనారోగ్యం సమస్యలతో కొట్టు మిట్టాడుచున్నారు. సహజ పద్ధతిన పండిన పండ్లను తినడం వల్ల మన శరీరానికి ఎంత మంచి జరుగుతుందో ఈ కృత్రిమ పద్ధతి వల్ల మక్కించిన పండ్లతో అంతకు రెట్టింపు నష్టం జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అరటి, జామ, సపోటా, బొప్పాయి, మామిడి వంటి పండ్ల సీజన్ ప్రారంభమవుచుండగా, దీనిని అదునుగా చేసుకుని పలువురు వ్యాపారులు కనీసం పక్వానికి కూడా రాని కాయలను కార్బయిడ్, ఇథిలిన్ కెమికల్స్‌తో పక్వానికి పెట్టి పండ్లుగా మార్చి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఫ్రూట్ మార్కెట్లు, పండ్ల గోదాంలలో నిబంధనలకు విరుద్ధంగా రసాయనాలను వాడి పండ్లను మక్కపెట్టి మార్కెట్లలో విరివిగా విక్రయిస్తున్నను సంబంధిత ఫుడ్ కంట్రోల్, మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి.

**రసాయనాలతో పక్వానికి పండ్లు**

ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సహజ సిద్ధంగా పండ్లను మక్కించాల్సి ఉంటుంది. దీనికి వారం నుంచి10 రోజుల సమయం పట్టే అవకాశం ఉండడంతో వ్యాపారులు అత్యాశతో రెండు, మూడు రోజుల్లోనే రసాయణాలతో పండ్లు మక్కేల చేస్తున్నారు. తోటల నుంచి నేరుగా దిగుమతి చేసుకున్న కాయలను గోదాంలకు తరలించి కెమికల్స్‌తో రెండు, మూడు రోజుల్లోనే పండ్లుగా మార్చి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. గతంలో కార్బయిడ్‌తో పండ్లను మక్కించడంపై హైకోర్టు ఆంక్షలు విధించడంతో ఇథిలిన్‌తో మాగ పెడుతున్నారని సమాచారం. కార్బయిడ్, ఇథలిన్ ఎంత మోతాదులో వాడాలో తెలియని వ్యాపారులు, ఇష్టారీతిన వినియోగిస్తు మామిడి పండ్లతో పాటు అరటి, సపోట, బొప్పాయి వంటి పండ్లను నానాబెట్టి మక్కిస్తున్నారు. దీంతో పండ్లు రెండు, మూడు రోజుల్లోనే మక్కి మార్కెట్‌లోకి వచ్చేస్తున్నాయి. బంగారు వర్ణంలో తాజాగా ఉన్నను అవి అత్యంత విషతుల్యమైనవని ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**రసాయణాలతో మక్కన పండ్లు రోగకారకాలే**

రసాయణ పధార్థాలతో మాగబెట్టిన పండ్లు విషతుల్యంగా అవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తినడం వల్ల ఆరోగ్యం సమస్యలు ఉత్పన్నమవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కార్బయిడ్, ఇథలిన్ వంటి రసాయణాలతో మక్కించిన పండ్లను తినడం వల్ల అల్సర్, కాలేయం, గొంతునొప్పి, రక్తహీనత, కిడ్నీ, నరాల సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సహజ సిద్ధంగా మాగపెట్టిన పండ్లను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచి చేకూరుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

**కరువైన అధికారుల పర్యవేక్షణ**

రాష్ట్రంలో ప్రజాఆరోగ్యాన్ని పట్టించుకున్నవారే కరువయ్యారు. ఆహార కల్తీ నియంత్రణ శాఖ, మున్సిపల్ అధికారుల వ్యవహారం నిమ్మకు నీరెత్తినట్లుగా మారడంతో కల్తీరాయుల్ల ఆగడాలు మితిమీరి పోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు వస్తే తప్ప దాడులు చేయడం లేదని, దాడి చేసిన సమయంలో కొన్ని శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపగా వచ్చిన రిపోర్టుల ఆధారంగా చర్యలు మాత్ర లేవని విమర్శలు గుప్పుమంటున్నాయి. కానీ కాయలను పక్వానికి తెచ్చే ముందే వ్యాపారులకు అవగాహన కల్పించి సహజ పద్ధతిలో మక్కపెట్టేలా చర్యలు తీసుకుంటే కొంతలో కొంతైన సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**రసాయణాలతో మక్కన పండ్లను గుర్తించడం ఎలా**

కార్బయిడ్, ఇథలిన్‌తో మాగపెట్టిన పండ్లను గుర్తించడానికి నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. పండ్లపై ఆకుపచ్చని మచ్చలు ఉంటాయి. ఎక్కువ పసుపు వర్ణంలో ఉన్న ఈ పండ్లను తినే సమయంలో కడుపు, గొంతులో నొప్పి ఉంటుంది. ముఖ్యంగా ఈ పండ్లను తిన్న తర్వాత డయేరియా సమస్యకు గురైతే కార్బయిడ్ వాడినట్లు గుర్తించాలి. సహజ సిద్ధంగా మాగితే ఆకుపచ్చ మచ్చలు, పసుపు రంగు కనిపించి, కనిపించనట్లుగా ఉంటాయి. పండును కోసినప్పుడు లోపలి గుజ్జు ఎరుపు, పసుపు రంగు కలిసినట్లు ఉంటుంది. పండ్లలో రసం ఎక్కువగా ఉంటుంది. తొడిమే లోపలికి పోతోందని ఈ లక్షణాలతో పండ్లను కృత్రిమ పద్ధతిలో మక్కబెట్టారని గ్రహించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588